ప్రజాశక్తి

Vol. 6, no. 18

(May. 2, 1945)

బెజవాడ, 1945

Prajāśakti

Vol. 6, no. 18

(May. 2, 1945)

Bejavāḍa, 1945

Record no. 683

Regd. No M. 4486

0-2-0

ప్రజాశక్తి

సంపుటి 6 | బుధవారం 2-5-45 | సంచిక 18

దిన పత్రికకు అనుమతి యివ్వాలి

•

రాష్ట్రరైతుసంఘ వర్కింగ్ కమిటీ తీర్మానం

రైతుఉద్యమ పురోభివృద్ధికి, ఐక్యరైతుఉద్యమ నిర్మాణానికి తమ పత్రికద్వారా నిరంతరకృషి గావిస్తున్న "ప్రజాశక్తి" సంపాదకవర్గమునకు ఈ కమిటీవారు తమ హృదయపూర్వక అభివందనాలు తెలియజేస్తున్నారు. "ప్రజాశక్తి"ని దినపత్రికగా మార్చుటకు ప్రభుత్వమునకు వారు పెట్టిన పిటీషన్‌ను బలపర్చుచూ, వెంటనే అట్టి అనుమతి నివ్వవలసిందిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఈ కమిటీ కోరుచున్నది.

రైతుఉద్యమాభివృద్ధికి అపార సేవచేస్తున్న "ప్రజాశక్తి"ని దినపత్రికగా మార్చుటకు ప్రభుత్వ అనుమతి వచ్చేవరకూ రైతుసంఘాలు తీవ్ర ఆందోళన కొనసాగించవలసినదిగా కోరుచూ, మహజర్లద్వారా, టెలిగ్రాముల ద్వారా ప్రభుత్వంపై వత్తిడితేవాలని ఈ కమిటీ ఆంధ్ర రైతాంగాన్ని కోరుచున్నది.

"ప్రజాశక్తి" దినపత్రిక: ★ రూ. 5 లక్షలకు విజ్ఞప్తి

—పుచ్చలపల్లి సుందరయ్య

నేడు ఆంధ్రదేశంలో నూతన వికాసము, సంస్కృతి యెల్లెడల వ్యాపించుతోంది. ప్రజాజీవితం గుర్తుపట్టలేనంతగా మారిపోతోంది. వివిధ రంగాలలో ప్రజాఉద్యమాల ఫలితంగా ఆంధ్రావని అభివృద్ధి అవుతోంది. రైతు సంఘాలు, యువజన సంఘాలు, మహిళాసంఘాలు, కార్మికసంఘాలు, విద్యార్థిసంఘాలు - ఆంధ్రలో యెల్లెడల అభివృద్ధికరమైన వికాసాన్ని గొనిరావడంలో ఘనమైన పాత్ర వహిస్తున్నాయి.

రైతుసంఘాల నాయకత్వం క్రింద గ్రామ రైతులు యెంతో ముందుకుపోతున్నారు. అంతులేని ఆత్మవిశ్వాసం యేర్పడి, తమ హక్కులను రక్షించుకొంటున్నారు. జమీందార్ల జులుము, అత్యాచారాలు [illegible]. ఈనాందారీగ్రామాలలో ప్రజలకు స్థిరమైనరక్షణ యేర్పడింది. డెల్టా గ్రామాల్లో అధికాహారోత్పత్తి ఉద్యమం ద్వారా నూతన జీవితం నెలకొల్పబడుతోంది. కరువు వాతబడిన సోదర విశాఖ, రాయలసీమ ప్రజలకిన్ని మెతుకులందించడమే గాకుండా, గ్రామజీవితంలో కూలీ—రైతు సామరస్యం యేర్పడుతోంది. గ్రామములలో పార్టీ శాంతిభద్రతలు స్థిరమైన పునాదులపై నెలకొనే అవకాశం యేర్పడింది. ఇది రైతాంగ చరిత్రలో అపూర్వము. ఇంతేగాక, కక్షలు నశించి, పంటకాల్వలు, చెరువులు మరమ్మతు చేయబడి, యిదివరకెన్నడూ లేనంతగ రైతులు నీటి సౌకర్యాలు అనుభవిస్తున్నారు. నీటి వసతులు కలిగించడానికి పి.డబ్ల్యు.డి. వారు రైతులనుండి లంచాలుగుంజడం తగ్గుతోంది. రైతులసంఘశక్తినిగుర్తించి, వారిసహకారాన్ని అర్థిస్తున్నారు. 14 లక్షల రూపాయల విలువగల యెరువులు రైతులకు కంట్రోలురేట్లకు అందజేయబడ్డాయి. యెరువులు, ఇనుప పనిముట్ల విషయంలో దొంగమార్కెటు అరికట్టబడుతోంది. ఇన్నివిధాలుగ రైతుసంఘాలు రైతుసేవజేస్తూ సౌఖ్యప్రదమైన జీవితాన్ని గ్రామసీమలందు స్థాపించడానికి పాటుబడుతున్నాయి.

యువజన సంఘాలద్వారా యువకులు నూతన జీవితం అలవర్చుకుంటున్నారు; నూతనసంస్కృతినిపొందుచున్నారు. ప్రజాసామాన్యం యొక్క కష్టాలను నివారించడానికి తమ సర్వశక్తులను వినియోగించగల సేవాదీక్షను యువకుల్లో ఈ సంఘాలు నూరిపోస్తున్నాయి. ప్రజల నిత్యజీవితాన్ని ప్రతిబింబింపజేసే కొత్తపాటలు, బుర్రకథలువగైరా వైజ్ఞానిక పద్ధతులు, శారీరకాభివృద్ధినికల్గింది. దృఢకాయులను గావించే కొత్తఆటలు యువజనులకు నేర్పబడుతున్నాయి. విజ్ఞానదాయకములయిన యీ కొత్త ఆటలు, పాటలు నైతికపతనాన్నుంచి యువకుల జీవితాలను కాపాడగల్గాయి. నూతన వికాసానికి,నూతనచైతన్యానికి, అవకాశం కల్గించుతున్నాయి. గ్రంధాలయాలను యెల్లెడల స్థాపించి, యువకుల మానసికాభివృద్ధికి తోడ్పడుతున్నాయి.

ఇలాగే, మహిళాసంఘాలు ఆంధ్ర మహిళాలోకాన్నిచైతన్యవంతము గావిస్తున్నాయి. స్త్రీలలోవుండే మూఢాచారాలను, మూఢనమ్మకాలను పారద్రోలి అభివృద్ధికరపోకడలను అనుసరించేటట్లు చేస్తున్నాయి. ప్రసూతి, శిశుపోషణ, గృహనిర్వహణ, వగైరా విషయాలలో ఆరోగ్య పద్ధతులను స్త్రీలు అవలంబించేటట్లుచేస్తూ, ఆంధ్ర మహిళలను ఆదర్శ గృహిణులుగా తయారు చేస్తున్నాయి. మునుపెన్నడూ లేనంతగా మహిళాలోకం మేల్కొందోంది. అన్ని రంగాలలోను ఉచిత స్థానాన్ని అలంకరించడానికి తయారౌతోంది.

పట్టణాలలో కార్మికసంఘాలద్వారా పట్టణ పాటక జనమంతటిలోను నూతన వికాసం, నూతన చైతన్యం యేర్పడుతోంది. ప్రజల అవసరాలను తీర్చేందుకు అధికోత్పత్తిని సాగించాలని, పట్టణప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు పట్టణ పారిశుధ్యముయెడల శ్రద్ధగైకొనాలనే చైతన్యం పట్టణ కార్మికులకు కల్గింది. దీనిఫలితంగా పట్టణ మధ్యతరగతిప్రజలు, పాటక జనసామాన్యము మధ్య సామరస్య సహకారాలు నెలకొల్పబడుతున్నాయి. ఒకరి ఆశయాలనొకరు అర్థంజేసుకొని, ఒండొరులమధ్య కలయిక యేర్పడుతోంది. ఈ ఐక్యత పట్టణ ప్రజాజీవితాన్నే మార్చివేస్తోంది.

అభ్యుదయ రచయితల సంఘం ఆంధ్ర సాహిత్య లోకంలో, వైజ్ఞానిక రంగంలో,అద్భుతమైన మార్పుతీసుకువస్తోంది. ఆంధ్ర ప్రజాసాహిత్యానికి మూలపురుషులైన వీరేశలింగంపంతులు, గురజాడ అప్పారావు,గిడుగు రామమూర్తి పంతులు [illegible]సత్సాంప్రదాయా ననాధారంగా తీసుకొనిసాహిత్యలోకంలో ఒక నూతనశకం నెలకొల్పబడుతోంది. ప్రజాజీవితాన్ని, ప్రజాఉద్యమాలను చిత్రించే ప్రజాసాహిత్యం, ప్రజాసంస్కృతి, ఆంధ్రదేశమంత యెల్లెడల వెదజల్లబడుతోంది. నూతన జీవితాన్ని, స్వాతంత్ర్య సౌభాగ్యాభివృద్ధులను ఉజ్వల భవిష్యత్తును ప్రజలందరి కళ్ళయెదుట చిత్రించి, ప్రజలను కర్తవ్యోన్ముఖులను గావించే ప్రజాసాహిత్యం తయారౌతోంది. ఆంధ్రాభ్యుదయానికి ఉచితరీతిని ఆంధ్రసాహిత్యం తోడ్పడేటట్లు కృషి చేస్తోంది.

హైదరాబాదు సంస్థానంలో తెలంగాణాలోని తెలుగు ప్రజల సంస్థ ఆంధ్రమహాసభ. దేశముఖులు, జాగీర్దారులు గావించే అమానుష ప్రజాపీడనను, వెట్టిచాకిరిని యెదిరించి అదిపనిచేస్తూంది. లంచగొండి ఉద్యోగస్థుల బారినుండి ప్రజలను రక్షించడానికి తీవ్రకృషి చేస్తూంది. తెలంగాణా ప్రజల సర్వతోముఖాభివృద్ధికి పనిచేస్తూంది. 80 వేల సభ్యత్వంతో తెలంగాణాప్రజల ఏకైకసంస్థగా అభివృద్ధి చెందుతూంది.

'ప్రజాశక్తి' పత్రిక కృషి

ఆంధ్రరాష్ట్రంలో యీవిధమైన సర్వతోముఖాభివృద్ధి, నూతనవికాసం,నూతనచైతన్యం,నూతనసంస్కృతిసాంఘిక, రాజకీయ, ఆర్థికరంగాల్లో వివిధ ప్రజాసంస్థల కృషిద్వారా కల్గుతోంది. దీన్ని ఉచితరీతిని వికసింపజేసేందుకు, ప్రతిబింబింపజేసేందుకు, ఆంధ్ర కమ్యూనిస్టు పార్టీ పత్రిక అయిన "ప్రజాశక్తి" యెన్నో విధాల కృషి జేస్తోంది. గత మూడు సంవత్సరాలనుండి 'ప్రజాశక్తి' వారపత్రికగా ఆంధ్రులకు యీ నూతనశకంలో గావిస్తున్న కృషి యెల్లరికీ తెలిసినదే.

ఈవిధంగా, నూతన ప్రజా జీవితం, ప్రజా వికాసం వెల్లివిరుస్తూ ముందుకుపోతూవుంది. కాని నేడు భారతకాంగ్రెసు నాయకులు జెయిలులో ఉన్నప్పుడు, విచ్ఛిన్నశక్తులు కాంగ్రెసులోను ప్రజా సంఘాలలోను, ప్రజలలోను చీలికలు తేవడానికి తీవ్రంగా పనిచేస్తున్నాయి. విడుదలైన చాలమంది రాష్ట్ర, జిల్లాకాంగ్రెసునాయకులు, పోటీరైతుసంఘాలు, పోటీ విద్యార్థిసంఘాలు స్థాపించడానికి ప్రయత్నిస్తున్నారు. తెలంగాణాలో ఆంధ్రమహాసభకు వ్యతిరేకంగాఏర్పడిన పోటీసభను బలపరుస్తున్నారు. గ్రామగ్రామాన కమ్యూనిస్టులమీద వారితోకలసి పనిచేస్తూన్న ప్రజా సేవకులమీద, ఘర్షణలకు ప్రోద్బలం చేస్తూ ఉన్నారు. ప్రజా విజయాలకు ప్రజా సంఘటనకు ప్రజావికాసానికేగాక, గత 50 సంవత్సరాలుగ, వీరేశలింగకవి కాలంనుంచి ఆంధ్రజాతీయోద్యమం సాధించిన అభివృద్ధికి, కాంగ్రెసు సాధించిన ప్రజా చైతన్యానికి కూడ ఈచీలికలు, ఘర్షణలు ప్రమాదం కలిగిస్తున్నాయి. ఈచీలికలను, ఘర్షణలను ఆపుచేసి తమ విజయాలను, తమ జాతీయోద్యమాన్ని కాపాడుకోడానికి ఆంధ్రప్రజానీకం నిజపరిస్థితులను తెలుసుకొని ముందుకు రావాలి.

ఆంధ్రదేశమందు వటవృక్షాలలా దినదినాభివృద్ధి పొందుతున్న ప్రజాఉద్యమాన్ని, నూతన జీవితాన్ని ప్రతిబింబింపజేయాలంటే, ప్రజాశక్తి దినపత్రికగారావాలి. ఆంధ్ర ప్రజానీకానికి నిజపరిస్థితులను తెలియజేసి, ఆంధ్రజాతీయోద్యమ విజయాలను సంరక్షణ చేయించడానికి ప్రజాశక్తి దిన పత్రికగా రావాలి. అప్పుడే అది సాధ్యమవుతుంది.

నేటి దిన పత్రికలు

ఆంధ్రలో నేడున్న 'ఆంధ్రప్రభ' 'ఆంధ్రపత్రిక' దినపత్రికలు యిప్పుడు ఆంధ్రలో నెలకొల్పబడిన నూతన ప్రజాజీవితాన్ని, నూతన ప్రజాశకాన్ని యేమాత్రం ప్రతిబింబింపజేయడంలేదు. ప్రజాసంఘాల కృషి, తద్వారా ప్రజాజీవితంలో వస్తున్న నూతన చైతన్యాన్ని ప్రతిబింబింపజేసి, వాటికి దోహదమివ్వడానికిబదులు వాటిపై గావింపబడే దుష్ప్రచారానికి స్థానమిస్తున్నాయి. ప్రజాసంఘాలు పంపే వార్తలు ప్రకటింపబడుటలేదు. వాటిని విచ్ఛిన్నంజేసే విచ్ఛిన్నకారుల దాకా పూడుతున్నాయి. ఈవిధంగా ఆంధ్రదేశంలో సాంఘికంగా, రాజకీయంగా, ఆర్థికంగా కలుగుచున్న అభ్యుదయాన్ని బైటకి రానీయకుండా అణచాలని చూస్తున్నాయి. ఆంధ్ర ప్రజానీకం నూతన చైతన్యంతో ముందడుగువేస్తూ ఆంధ్రోన్నతికి కృషిజేస్తున్న యీ సమయంలో యిలాచేయడం ఆంధ్ర ప్రజలయెడల గొప్ప ద్రోహంచేసినట్లే. ఆంధ్రులు సోదర ప్రజలలోను, ప్రపంచ ప్రజల్లోను ఉచితస్థానం ఆక్రమించుకోవడానికి అవకాశం లేకుండా పెద్ద అపచారం జేసినట్లే.(మిగతా 8వ పేజీలో)

అమృతలూరు ఘటనలు: కాంగ్రెసునాయకుల కుట్ర

గోవాడసభలలో నాయకుల దుర్భాషలు

మా విలేఖరి

తెనాలిలో గుంటూరు జిల్లా రైతుమహాసభ ఏప్రిల్ 15, 16 తేదీలలో జరిగింది. వరుణదేవుని ఆగమనాన్ని లెక్కచేయకుండా 50 - 60 వేలప్రజలు వచ్చారు. మహాసభను దిగ్విజయంగా జరిపారు కమ్యూనిస్టులు.

ఇది చూచి వ్యతిరేకుల కళ్ళు కుట్టాయి. కామ్రేడ్ జోషీ విమర్శన వారికి మరింత కారం రాచినట్లయింది. అందుచే గోవాడలో జరిగే కిసాన్ కాంగ్రెసు జిల్లా సభను బ్రహ్మాండంగా జరపాలనుకున్నారు. రంగా ముఠాతో చంద్రమౌళి, వెంకట్రాజు గ్రూపు కలిసింది. గుంటూరు గ్రూపుతో తెనాలివారు చేతులుకలిపారు. ఈవిధంగా తమలో తమకున్న కీచులాటలు తాత్కాలికంగా మరచారు. కమ్యూనిస్టులపై ధ్వజమెత్తడానికి కాంగ్రెసు నాయకమ్మన్యులు సన్నాహాలు చేయసాగారు.

ప్రజాసేవలో పోటీ, ప్రజలకు చైతన్యం కలిగించడంలో పోటీ అయితే మంచిదే. దానిని ఆహ్వానించవచ్చు. కాని వీరిదిఅలాంటి పోటీ కాదు. ఉదాహరణకు చూడండి: శ్రీరామనవమి ఉత్సవాలలో తెనాలికి వేనవేలు వచ్చారు. వారికి తమ కార్యక్రమం చెప్పి, గోవాడసభకు ఆహ్వానించితే అది సహజం. కాని వీరు అలా చేయలేదు. బ్యారకతలు పెట్టించి "జోషీ ముఠా నశించాలి; కమ్యూనిస్టుపార్టీ నశించాలి." అని విచ్చుప్రచారం చేశారు. ఇలాచేయడం ప్రజాసేవలో పోటీపడటంకాదు. భరించలేని అసూయ, కళ్లమంటతనంమాత్రమే. వెనుక ఎవరో తనకు లేదని ఏడిస్తే, ఒక కన్ను పోయిందట; ఎదుటివాడి కుందని ఏడిస్తే, రెండుకళ్లూ - పోయాయట; అలాగే వుంది కాంగ్రెసు పెద్దల ఉక్రోషతనం!

సన్నాహాలు

కమ్యూనిస్టు వ్యతిరేకులుదాగారబ్బు ఐద్దు పెట్టి గ్రామాలలో ప్రచారం చేశారు. ఇమిడేషన్ చేస్తూ జారలతో చెప్పించారు. బండ్లుకట్టమన్నారు. కుటుంబాలతో తరలిరమ్మన్నారు. కూరలు తెమ్మన్నారు. తెనాలి సభకంటే మించిన సభచెయ్యాలనుకున్నారు. మరిపోటీగా!

25వ తేదీ వచ్చింది. గ్రామాలనుండి గోవాడసభకు కమ్యూనిస్టు వ్యతిరేకులంతా బయలుదేరారు. కాంగ్రెసు అభిమానులైన ప్రజలుకూడ కొందరు కదిలారు. కాని వీరిదికాదు ప్రాముఖ్యత. కమ్యూనిస్టులు నడుపుతున్న ప్రజా ఉద్యమాలవల్ల నష్టపడే ప్రజావిరోధులు, వారి చెప్పుచేతలలో ఉన్న రౌడీలే పెత్తనం వహించారు.

ఉదాహరణకు చూడండి: ఇలాంటివారు కొందరు పెద్దపల్లినుంచి బయలుదేరి, అమృతలూరుమీదుగా వెళుతున్నారు. దారిలో గ్రామ కమ్యూనిస్టుపార్టీ ఆఫీసువుంది. ఈ గుంపుఅపట ఆగింది. "కమ్యూనిస్టుపార్టీనశించాలి!" "జోషీముఠా నశించాలి!" అంటూ అరవసాగారు. ఆఫీసులో కామ్రేడ్స్ పత్రిక చదువుకొంటున్నారు. వారు బయటకువచ్చి అలా కేకలువేయడం మంచిదికాదని మందలించారు. కాని యీరౌడీలుఆగలేదు. కర్రలు తీసి పరుచూరు వెంకట్రామయ్య, గోగినేని సుబ్బయ్యగార్లను కొట్టారు. ఆత్మరక్షణకు ఆకామ్రేడ్స్ ఎదురుతిరిగారు. ఇంతలోఅక్కడ పోగయిన ప్రజలు వచ్చారు. రౌడీలు మళ్ళీ వచ్చేటప్పుడు మీసపసరణాముని బెదిరిస్తూ వెళ్ళిపోయారు.

సభ ఏర్పాట్లు

సభ ఏర్పాట్లలో కమ్యూనిస్టుల అనుకరణే ఎటుచూచినా: 3/4 ఎకరంభూమిలో పందిరు వేయించారు. వైద్యశాల నేర్పరచారు. దొడ్లు ఏర్పరచారు. కాని కమ్యూనిస్టుల పట్టుదల, ఆ డిసిప్లిన్ లేదు. అంతా గజిబిజి.

సభావరణకు "కస్తూరిబా నగరం" అని పేరు పెట్టారు. కల్లూరి చంద్రమౌళిగారికి స్వాగతం గేటుపైన వుంది. నగరంలో "రంగా చౌకు" వుంది. "కల్లూరి సుబ్బారావు", "మాగంటి బాపినీడు వీధులు"న్నాయి. "నారాయణరాజు, కొమ్మారెడ్డి గేట్లు" వున్నాయి. "సర్దార్ పటేల్ వేదిక" వుంది. ఇంజనుపెట్టి ఎలెక్ట్రిక్ దీపాలు ఏర్పరచారు.

సుమారు 400 వాలంటీర్లువుంటారు. కాని వారికి ఏమిచెయ్యాలో తెలియదు. నేర్పలేదు. ఆహ్వానసంఘ అధ్యక్షులు, కార్యదర్శులు కర్ర పెత్తందార్లు. ఒకసారి ఏదో చిన్నవిషయానికి చెప్పులుతీసి, కొట్టుకోబోయారు. ఒక వాలంటీరు కమండలును బూతులుతిట్టారు. దీనితో రాత్రికి చాలమంది వాలంటీర్లు అంతర్ధానమయ్యారు. ప్రజలు పందిరి ఆకులుతీసి, పక్కలక్రింద వేసుకున్నారు.

కులాలవారీ భోజనాలు

వచ్చినవారందరికీ ఉచితంగా భోజనాలు ఏర్పాటుచేశారు. కాని కులాలవారిగాఏర్పాట్లు. బ్రాహ్మణులకొక వంట; వైశ్యులకొక వంట; ఇతరులకుమరొక వంటశాల. హరిజనులకు వేరేపంక్తి. ఆంధ్రలో 1930 తరువాత మహాసభలలో వేర్వేరువంటలు, కులాలవారీ పంక్తులు పోయాయి. కాంగ్రెసుసభలలో అంతా కలిసి భుజించేవారు. నేడు కాంగ్రెసు పెద్దలమని చెప్పుకునే వీరు మళ్ళీ వెనక్కిపోయే మార్గం ఎందుకు అనుసరించారు? కాశీశ్వరరావుగారు కోరే ఉపనిషత్తుల రాజ్యప్రభావం కాబోలు!

ఉదయం సభ ప్రారంభమయ్యే సరికి 5 వేల జనంవున్నారు. గొట్టిపాటి బ్రహ్మయ్యగారి అధ్యక్షతను జిల్లా కాంగ్రెసు అసెంబ్లీ తరపున సభ జరిగింది. బ్రహ్మయ్యగారు కాంగ్రెసు పూర్వచరిత్ర చెప్పారు. రంగాగారివి పోటీరైతు సంఘాలు కాదన్నారు. రంగా, చంద్రమౌళిగార్లు రైతునాయకులని, కాశీశ్వరరావు రాజ్యాంగవేత్తని పొగడారు. వారిని తిట్టడం సూర్యునిపై ఉమ్మివేయడం వంటిదన్నారు. బ్రహ్మయ్యగారు కాంగ్రెసు తరపున శాసనసభకు నిలబడి ఓడిపోయి ఎక్స్ పార్టీ అయిన చల్లపల్లి రాజావద్ద డబ్బుపుచ్చుకున్న సంగతి జగద్విదితం. 1940 జిల్లాబోర్డు ఎన్నికలలో రాజాపార్టీకి చాటుగా సాయంచేసినందుకు కాంగ్రెసు విచారణచేసింది కూడా. అట్టివ్యక్తియొక్క సర్టిఫికేటు భలేవిలువైనది.

తరువాత గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు వేదికెక్కారు. కాంగ్రెసు చరిత్రతో మొదలుపెట్టి, కమ్యూనిస్టు - కాంగ్రెసు విభేదాలను విచారించడానికి పూనుకున్నారు. గాంధీజీ ధనసంఘాల హృదయపరివర్తన కోరుతారట. కమ్యూనిస్టులు తిరుగుబాటు కావాలంటారట; ఈ మధ్య చల్లపల్లి కోపరేటివ్ ఎన్నికలలో యీ పెద్దమనిషి ముఖంచాటువేసి రాజా పార్టీకి సాయంచేశారు. రైతుసంఘం కమ్యూనిస్టుల నాయకత్వాన రాజాతో పోరాడుతోంది. ఈయన రాజా దయకోసమో, హృదయపరివర్తనమనే పేరుతోనో వేచి కూర్చుంటున్నారు. అదే వీరి గాంధీవాదం యొక్క రహస్యం!

తదనంతరం చింతంనేని భావయ్యగారు వేదికనలంకరించారు. ఉపన్యాసం దంచేశారు. మాట్లాడేవాట్లలో భావం లేదనే చింతలేదు వీరికి. కొందరు స్వతంత్ర ప్రభుత్వ స్వరూపం యిపుడే నిర్ణయించాలంటారట. ఎక్కడైనా ప్రజలు ముందుగా నిర్ణయించగలరా? అని వీరు ప్రశ్నించారు. రైతురాజ్యమని, కూలీ రాజ్యమని తగూలాడితే, అసలు స్వరాజ్యమే రాదన్నారు. గీతాశ్లోకాలు చదివి వినిపించారు. గీతలోనుంచి బూతుల్లోకి దిగారు. కడుపులోని కంపు మాటల రూపేణా బయటకు రాసాగింది. కమ్యూనిస్టులను దూషించసాగారు. "తల్లిచాటు పిల్లల్ని తీసికెళ్తున్నారు." అని వాగారు. భార్య గర్భవేదన పడుతుంటే, భర్త కామవేదనపడుతున్నాడంటూ, తన స్వీయ దురలవాట్లను బయటపెట్టుకున్నాడు. రైతుకూలీ సమ్మేళన అసంభవమన్నాడు. రైతులు ధాన్యంకు 15 రూ/- దర కావాలంటారు; కూలీలు 10రూ/- లకు కావాలంటారు. కాబట్టి సామరస్యం అసంభవమని తేల్చివేశారు. బారుగువారి చేలల్లో కూరగాయల దొంగతనంచేసే పెద్దమనిషికి స్వార్థంసంగతే తెలుసుగాని, ఇరుగు పొరుగు క్షేమం పట్టునుండి!

తరువాత బాపిన సుబ్బారావు, మైనేని రామకోటయ్యగార్లు మాట్లాడారు. ఆగస్టు విప్లవంలో కమ్యూనిస్టులు చేరలేదని వీరు నిందించారు. అది స్వాతంత్ర్య పోరాటం కాదన్నందుకు తప్పుబట్టారు. ఈ బుద్ధిహీనులకు కమ్యూనిస్టులు అనేకసార్లు కాంగ్రెసుగాని, గాంధీజీగాని పోరాటం ప్రారంభించలేదని నిరూపించారు. నాయకుల అరెస్టుతో ఉద్రిక్తులైనప్రజలను ఇలాంటివారు తప్పుమార్గంలో పెట్టడానికి ప్రయత్నించారు. పట్టాలు పీకితే స్వరాజ్యం వస్తుందనీ, జపాను సైన్యాలతో బోసువస్తాడనీ, ఈ మైనేని కోటయ్య ఆరోజులలో ప్రజలను మోసపుచ్చుచూచాడు. ఇలాంటి దగాకోర్లనుండి ప్రజలనురక్షించడానికి కమ్యూనిస్టులు ప్రయత్నించారు. తరువాత గాంధీజీ కూడ తాను పోరాటం ప్రారంభించలేదని, విధ్వంసకచర్యలు కాంగ్రెసు కార్యక్రమం కాదని స్పష్టపరచారు. అనా యీ మూర్ఖులు యింకా ఆగస్టు విప్లవంలో చేరలేదని కమ్యూనిస్టులను ఆక్షేపించడం దేనికి?

ఉయ్యూరుండి రత్నమాంబ, కరణం రామస్వామి చౌదరిగార్ల ఉపన్యాసాల ధోరణికూడ మైనేని పంథానే నడిచాయి. గొట్టిపాటి బ్రహ్మయ్యగారు సభను ముగించుతూ, భావయ్యగారు రైతు-కూలీ సమ్మేళనం జరుగదనడం తప్పని చెప్పారు. అంతటితో ఉదయం సభ ముగిసింది.

కిసాన్ కాంగ్రెస్ సభ

సాయంకాలం గుంటూరుజిల్లా కిసాన్ కాంగ్రెస్ మహాసభ జరిగింది. అప్పటికి సభకు 10 వేలు వచ్చారు. పావులూరి సూర్యనారాయణగారు ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసం చదివారు. భక్తవత్సలంగారు ప్రారంభోపన్యాసంచేశారు. కమ్యూనిస్టులు ముస్లింలకు పాకిస్తాన్, హరిజనులకు ప్రత్యేక నియోజకవర్గాలు యివ్వమంటారు. అందుకు కాంగ్రెసు వ్యతిరేకమన్నారు. రష్యాలో ప్రభుత్వదాస్యం వుందన్నారు. డిమాక్రసీ లేదన్నారు; వ్యక్తులకు స్వేచ్ఛలేదట; కుర్రలు నేర్పుతారట; తాము మంత్రిపదవులు పుచ్చుకోదానికి వ్యతిరేకమని చెప్పుతున్నారు. జమీందార్లపై విధించబడిన వ్యవసాయ ఆదాయంపై పన్ను పనికిరాదన్నారు.

ఉపన్యాసంలో పదవులనద్దని భక్తవత్సలంగారు చెప్పారు. కాని తన ముఠాకు మంత్రివర్గంలోస్థానాలకోసం వీరు కాన్వాసుచేసుకుంటున్నారు. అందుకుదాటుగా ఆంధ్రకాంగ్రెసువాదులతో మంతనాలు సాగించుచున్నారు కూడ. పైకి చెప్పేదొకటి-లోపల చేసేదొకటి ఈ పెద్దమనిషి. మంత్రిపదవికోసం తాను తాపత్రయం పడుతున్నాడో లేదో, గుండెమీద చేయివేసుకు చెప్పమనండి.

తరువాత ఆచార్య రంగాగారు అధ్యక్షోపన్యాసం ప్రారంభించారు. ఆయన అచ్చు ఉపన్యాసం ప్రతులు కొన్ని పంచారు. అది పత్రికలకోసం కాబోలు. ఏదో తలా తోకలేని ఒక థియరీ అందులోవుంది. దానిని సభలో చదువలేదు. ఉపన్యాసం కళ్ళెంవదిలి ఇష్టంవచ్చినట్లు నడిచింది. రష్యాలోమాదిరి రాజ్యం మనకు పనికిరాదన్నారు. 42 లోని స్వాతంత్ర్య సమరంలో కమ్యూనిస్టులు చేరలేదన్నారు. వీరు చెప్పిన "పట్టాలు పీకండి! జపానురాకమంచిదే" అనునదే కాబోలు స్వాతంత్ర్య సమర కార్యక్రమం! దానిలో కమ్యూనిస్టులు చేరలేదు; అరోజుల్లో అలా ప్రజలను మోసపుచ్చినందుకు నేటికైనా రంగాగారు సిగ్గుపడాలి.

తరువాత రంగాగారు తాముచెప్పిన రైతుకూలీప్రజారాజ్యాన్ని గాంధీజీఅంగీకరించాడని చెప్పుకున్నారు. దాని భావమేమిటో ఆయన్ను పుట్టించిన భగవంతుడికే తెలియాలి.

చివ్వుట "ఒకే నాయకుడు, ఒకే పార్టీ, ఒకే జెండా, ఒకే సిద్ధాంతం" అంటూ గంతు వేశారు. ఈ సూత్రాలన్నీ ఫాసిస్టు నినాదాలని ఇమిటేషను అని యీ పెద్దమనిషి మరచిపోయారు కాబోలు. ఫాసిస్టు సూత్రాలతో "రైతుకూలీ ప్రజారాజ్యం" ఎలా నిర్మింతురో ఆయనకే తెలియాలి.

తరువాత తాను ఆడంగులను తిట్టాననడం నిజం కాదన్నాడు. "ద్రౌపదిలాగ, కృష్ణుడులాగ వుండవద్దన్నాను. సీత, రాముడు లాగ వుండమన్నా" నని పునరుద్ఘాటణ చేసుకున్నాడు. సోదరీమణులను అలాఅనడం బుద్ధితక్కువకాదా? తిట్టలేదంటూనే మళ్ళీ ఈదూషణ యెందుకు?

కమ్యూనిస్టులు గ్రామాలలో కూలీలను మోసపుచ్చుతున్నారట. వారు కోరేది పారిశ్రామిక కూలీరాజ్యమట. రష్యా బ్రిటిషు సామ్రాజ్యాన్ని బద్దలుకొట్టలేదట. "అందుచే సామ్రాజ్య వ్యతిరేక సంరంభము సాగిందుకోవాలంటే కొమింటర్ను పెత్తనాన్ని, యీ మాస్కో మధ్యస్థాన్ని, ఈ కమ్యూనిస్టు పార్టీల నియంతృత్వాన్ని మొట్టమొదటగొలగ ద్రోయాలి" అనిశెలవిచ్చారు. అంటే, బ్రిటిషు సామ్రాజ్యవాదులంతో (మిగతా 8 వ పేజీ)

జిల్లా కాంగ్రెసు, రైతు నాయకులు ఒకే వేదికనుండి ఉద్బోధ

కర్నూలుజిల్లా ప్రాజెక్టు, రైతు, మహాసభలు

మా విలేఖరి

కర్నూలుజిల్లా ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన ప్రాంతం. రెండు సంవత్సరాలుగ రైతు ఉద్యమము చక్కగా అభివృద్ధి చెందుతూ వచ్చింది. 1938 వ సంవత్సరంనుండి రంగా ముఠావారు రైతుసంఘ ప్రచారం చేస్తూవచ్చారు. కాని ఉద్యమమును ప్రజల్లోకి తీసుకపోవాలనే దృష్టితో చేయలేదు. మీటింగులతో తృప్తిపడేవారు. జిల్లా కాంగ్రెసు నాయకత్వముతో అధికారాలకోసం బేరమాడడానికిగాను ఈసంస్థను ఉపయోగించుకునేవారు. 1942వ సంవత్సరం ఆగస్టులో జగిరిన ఘటనలలో మాజిల్లాలోకూడ, ఎవ్వరితో చర్చించకుండానే జిల్లా రైతుసంఘాన్ని రద్దు చేశామన్నారు. కాని రైతుసంఘంలో పనిచేస్తున్న కమ్యూనిస్టులు, కొంతమంది కాంగ్రెసు సోదరులు తిరిగి రైతు ఉద్యమాన్ని నిర్మించుటకు పూనుకున్నారు. 1943వ సంవత్సరంలో వచ్చిన కరువు రోజులలో కరువు క్యాంపులందు, పత్తికొండ, ఔకు తాలూకాలలో వాలంటీర్లు కృషిచేశారు. రైతులనుండి బీదప్రజా సామాన్యముకు ధాన్యము అందచేయుటకు కృషిచేశారు. 1944 సంవత్సరంలో ఈకృషిని యింకా విస్తరింపచేశారు. ధాన్యసేకరణ విధానమును అమలు పరచుటకు కృషిచేశారు. కో.ఆపరేటివ్ స్టోరులు నిర్మించారు. జిల్లా మొత్తంపైన 15 గ్రామాలలో ఏజెన్సీలు తీసుకొని ధాన్యమును బీదలకు చక్కగా పంచిపెట్టారు. దొంగమార్కెటును ఎదిరిస్తూవచ్చారు. నందికొట్కూరు తాలూకానుండి ధాన్యం రహస్యంగా నిజాం ప్రాంతానికి వెళ్లుతుంటే, అరికట్టింది, రైతుసంఘం. కంభం, నందికొట్కూరు తాలూకాలలో పెనాల్టీలరద్దు కొరకుకృషిచేసివిజయాన్ని సాధించింది. జిల్లాలో రు. 6000/- ఎరువులకొరకు రైతులకు అప్పులు యిప్పించింది. ఈ కృషి ద్వారా జిల్లాలో 4 తాలూకాలలో 100 గ్రామాలలో 8000 మంది రైతుసభ్యత్వముతో కూడుకున్న జిల్లారైతుసంఘం నిర్మించబడింది.

ప్రజల ఉత్సాహం

ఈసంవత్సరం రైతుసంఘ కృషినిద్విగుణీకృత మొనర్చుటకుగాను 5 వేల ప్రజా సమీకరణతో కర్నూలుజిల్లా రైతుమహాసభను ఏర్పాటు చేయుటకు జిల్లా రైతుసంఘం తలపెట్టింది. రైతుసంఘం బలంగా నిర్మించబడిన నందికొట్కూరు తాలూకామహాసభను ఆహ్వానించింది. జిల్లాకాంగ్రెసు నాయకులు, జిల్లా రైతుసంఘ అధ్యక్షులు శ్రీయుత వై. స్వామిరెడ్డిగారి నాయకత్వాన ఆహ్వానసంఘం ఏర్పడింది. మొదటిసారి మార్చి 5వ తేదీని వెలుగోడులో జరుపుటకు నిశ్చయించారు. రు. 2000 లు ఖర్చులకు అంచనావేశారు. తాలూకాలో ప్రచారము ప్రారంభించారు. రైతుల నెదుర్కొంటున్న గడ్డుసమస్యలు-నిలువ ప్రత్తిని ప్రభుత్వముకొనవలయుననీ, వేరుసెనగధర మణుగు 13 రు. 2-8-0 ఉండాలనీ, ఇనుము సప్లయి కావాలనీ సంగమేశ్వరము, వెలుగోడులాంటి పెద్ద ప్రాజెక్టులు నిర్మించబడాలనీ, జాతీయ ప్రభుత్వస్థాపన కొరకు జాతీయనాయకులువిడుదల కావాలనీ, వీటిని సాధించుటకు రైతులు సంఘశక్తిద్వారా ముందుకు రావాలని ప్రచారం జరిపారు. తాలూకాలో రైతులు అత్యద్భుత ఉత్సాహాన్ని చూపించారు. 40 గ్రామాల్లో 15 రోజులలో రు 3000/- లు నగదు రూపకంగా వసూలయింది. వెలుగోడు రైతులు తమ బాధ్యత గుర్తించారు. ఒక్క గ్రామంలో 88 బస్తాల ధాన్యం, యితరవస్తువులు, మొత్తం రు1000/- విలువగల వస్తువులు వసూలుచేసియిచ్చారు.

జిల్లా ప్రాజెక్టుల మహాసభకు గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారిని అధ్యక్షులుగాను, శ్రీయుత యన్. శంకరరెడ్డి ఎం. ఎల్. సి., (జిల్లా కాంగ్రెసునాయకులు) గారిని ప్రారంభకులుగాను, శ్రీయుత కైప సుబ్రహ్మణ్యం గారిని ఉపన్యాసకులుగా ఆహ్వానిస్తే అంగీకరించారు. రైతు మహాసభకు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు, వావిలాల గోపాలకృష్ణయ్యగారు, అనంతపురం టి. నాగిరెడ్డిగారు ఆహ్వానింపబడినారు.

ప్రభుత్వ నిషేధం

ఫిబ్రవరి 20 నుండి మహాసభ యేర్పాట్లు చురుకుగా సాగాయి. వెలుగోడునుండి 1½ మైలుదూరంలో 2 ఎకరాల పొలంలో పందిళ్లు. రోజూ రాత్రి గ్రామమునుండి 50 మంది వచ్చి పందిళ్ళువేశారు. దగ్గరలోనే మామిడితోటలో 4000 ప్రజలకు భోజనవసతు లమర్చారు. మార్చి 2వ తేది, సభయేర్పాట్లు ముగిశాయి. రాత్రి 2 గంటలకు ప్రచారానికివెళ్ళిన వర్కర్లు తిరిగివచ్చి రిపోర్టులు ఇస్తున్నారు. 9 వేలకు పైగా ప్రజలు వస్తున్నారన్నారు. అప్పుడే పిడుగువంటివార్త. జిల్లాలో కలరావ్యాపించి వుంది కాబట్టి మహాసభను ప్రభుత్వం నిషేధించింది. ప్రజలను మహాసభకు యేవిధంగా సమీకరిస్తామనేదిపోయి, వారిని రాకుండా ఎలాగ ఆపాలి అనే సమస్య నెత్తిపైబడింది. వర్కర్లు తిరిగి పరుగెత్తారు. టెలిగ్రాములపై టెలిగ్రాములు వెళ్ళాయి. వర్కర్ల ముఖాలపై భరించరాని విషాదరేఖలు. గ్రామాలలోకూడా ప్రతియింట విచారంతో ఉన్నారు ప్రజలు. కంభం తాలూకాలో కొంతమందికి వార్త తెలియలేదు. 40 మంది 50 మైళ్ళు నడచి, నల్లమలల కొండల ద్వారా 4 వ తేదీ సాయంత్రానికి వెలుగోడు చేరారు. నడువలేక కొందరు పడిపోయారంటే, గ్రామరైతులు బండ్లుకట్టుకొని వెళ్ళి వారిని తీసుకువచ్చారు.

మహాసభ ఆగిపోయింది. 4 వ తేదీ రాత్రి బహిరంగసభ జరిపారు. వెలుగోడు రైతులు, వర్కర్లు తిరిగి కొద్దిరోజులలోనే సభ జరుపుతామని శపథము తీసుకున్నారు.

తిరిగి సన్నాహం

జిల్లాలో కలరా అన్ని ప్రాంతాలలో నిలిచిపోయింది. మహాసభ ఏప్రిలు 19 వ తేదీని జరుపుటకు నిశ్చయించబడింది. 15 రోజుల వ్యవధితో ప్రచారం సాగించారు. జిల్లాలో 10 దళాలు 5 తాలూకాలలో ప్రచారం సాగించాయి. 200 మంది వాలంటీర్లకు పిలుపు నిచ్చాము. 19 రాత్రికి నాయకులువచ్చారు.

19 తేదీ ఉదయం తెలతెలవారేసరికి మహాసభ కలకల లాడుతూంది. రాత్రి అన్ని వైపులనుండి వాలంటీర్లు 200 మంది వచ్చి చేరుకున్నారు. నాలుగుదిక్కులనుండి, స్త్రీలు పురుషులు, కాలినడకతో, బండ్లలో మహాసభ చేరుకున్నారు.

మహాసభగేటు ప్రజలందరి దృష్టిని ఆకర్షించింది. అఖిలభారత రైతుసంఘ నాయకుడు బంకింబాబు పేరుతో గేటువెలిసింది, ఆయన ఫొటోతో గేటును నిర్మించాడు చిత్రకారుడు. తననాయకత్వాన వివిధ ప్రాంతాల్లో రైతులు ఏ విధంగా పురోగమిస్తున్నారో చూస్తున్నాడా అన్నట్లున్నాడు. గేటుకు యిరువైపుల వ్యవసాయకూలి స్త్రీ, కార్మిక పురుషులు తమ వర్గ చిహ్నాలతో తమ వర్గహక్కుల సాధించుటకు తమ దృఢనిశ్చయం చూపుతున్నారా అన్నట్లున్నారు. మధ్యన గాంధి - జిన్నాలు బుజాలపై చేతులు వేసుకొని చిరు నవ్వులతో "హిందూ - ముస్లిములారా, మీరందరు ఏకంకండని" మహాసభను ఆశీర్వదిస్తున్నారా అన్నట్లున్నారు. గేటుపై త్రివర్ణ పతాకము, లీగు పతాకముల మధ్యన రైతుపతాకము, పిల్లగాలులకు స్వాతంత్ర్య సీడలు ప్రజలపై వెదజల్లుచున్నాయా అన్నట్లు ఎగురుచున్నాయి.

8 గంటలకుఊరేగింపు. నాయకులు రథాన్న లంకరించారు. 200 మందివాలంటీర్లుబారులు తీర్చారు. 1000 మంది ఊరేగింపులో పాల్గొన్నారు. ప్రజలు, వాలంటీర్లు ముందు; ఆ వెనుక నాయకుల రథము. తాలూకాలో దేశభక్తికి పితామహుడు- 1932 లో తన నాయకత్వాన సత్యాగ్రహము సాగించిన వృద్ధయోధుడు, దుద్దాలశేషిరెడ్డిగారు నాయకులతో పాటు రథమలంకరించారు. తాను వేసిన స్వాతంత్ర్య బీజము మొలకెత్తి తాలూకాలో వివిధప్రాంతాలలో ఎలా శాఖోపశాఖలుగ పెరిగిందో కండ్లార చూచి మురిసిపోతున్నారన్నట్లు చూస్తున్నారు. 1 గంటకాలము గ్రామములో ఊరేగింపు జరిగింది. "స్వతంత్రభారతకుజై! రైతుమహాసభకుజై! జాతీయ నాయకుల వదలాలి. జాతీయ కాంగ్రెసుకుజై! ముస్లింలీగుకుజై!" అనే నినాదాలు మిన్నుముట్టాయి. రైతుల ఇండ్లపై ఎర్రజెండాలు ఆకాశవీధులలో ఎగురుతూ గ్రామమునకంతా శోభనిచ్చాయి. నాయకులను గ్రామము తరపున ఆహ్వానిస్తున్నాయి.

'రైతు జెండాకుజై!'

ఊరేగింపు మహాసభ ఆవరణచేరింది. 1½ ఫర్లాంగున పొడుగున 1500 మం దిప్రజలుచివరలో ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతపురం జిల్లా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ టి. నాగిరెడ్డిగారు పతాకోత్సవము చేశారు. బెజవాడ వైజ్ఞానిక దళము జెండాపాట పాడారు. తదుపరి టి. నాగిరెడ్డిగారు జెండాను గురించి ముచ్చటించారు. ప్రపంచములో కష్టజీవులయిన రైతు-కూలీలకందరికి ముక్తిజెండా యిదన్నారు. వివిధ దేశాలలో రైతులు, కూలీలు ఈ జెండా నాయకత్వాన యేవిధంగా తమ స్వాతంత్ర్యమును సాధించుకుంటున్నారో వివరించారు. రైతుసంఘాలు, ఎర్రజెండా కాంగ్రెసుకు, కాంగ్రెస్ జెండాకు వ్యతిరేకం కాదన్నారు. రైతుసంఘ మముద్వారా కాంగ్రెసు - లీగు ఐక్యమములు యెలా బలపడుచున్నవో వివరించారు, "ఎర్రజెండాకు జై! స్వతంత్ర భారత్ కు జై!" నినాదాలమధ్య తమ ఉపన్యాసం ముగించారు.

ప్రాజెక్టుల మహాసభ

జిల్లా ప్రాజెక్టుల మహాసభ ప్రారంభమయింది. జిల్లా కాంగ్రెసు నాయకులు శ్రీ సి. వెంకటరెడ్డి ఎం. ఎల్. ఏ., గారు వచ్చిన ఇతర కాంగ్రెసునాయకులను ప్రజల కెరుకపరచినారు. ప్రాజెక్టుల మహాసభను శ్రీయుత ఎన్. శంకరరెడ్డిగారు ప్రారంభించారు. జిల్లాలో నీటిపారుదల వసతులు లేకపోవుటవలన, జిల్లా కరువువల్ల యేవిధంగాబాధపడుచున్నదో వివరించారు. సంగమేశ్వరం, వెలుగోడులాంటి ప్రాజెక్టుల నిర్మించుటకు రైతుసంఘాలు, యితర ప్రజాసంస్థలన్నియు కలసి పనిచేయాలని కోరుతూ ఉపన్యాసము ముగించారు.

అందరం ఏకమవుదాం

తర్వాత శ్రీ కైప సుబ్రహ్మణ్యంగారు (జిల్లా ప్రముఖ కాంగ్రెసునాయకులు) లేచారు. సభ క్రిక్కిరిసిపోయింది. 2 వేలతో ప్రారంభమయి 20 నిమిషములలో 6 వేల ప్రజలు చేరారు, 1500 స్త్రీలు. ఆయన ఉత్సాహమునకు మేర లేకపోయింది. రాజకీయంగా యెన్ని అభిప్రాయ భేదాలున్నా ప్రజల కరువుపోగొట్టుట అందరి సమస్య; కమ్యూనిస్టులు - కాంగ్రెసువారియిద్దరి మొదటి ధర్మము. మన జిల్లాలో యెన్నో ప్రాజెక్టులున్నాయి, అందరముకలిసి పనిచేస్తే తప్పక సాధించగలుగుతాము. విభేదాలు వదలండి. అందరం ప్రాజెక్టు నిర్మాణం కొరకు ఐక్యమవుదాం, రమ్మన్నారు.

తర్వాత శ్రీయుత గాడిచర్లహరిసర్వోత్తమరావుగారు - జిల్లాలో కాంగ్రెసు పితామహులు - తమ అధ్యక్షోపన్యాసం యిచ్చుటకు లేచారు. 200 మంది వాలంటీరు యువకులు యింత గొప్ప యేర్పాట్లుచేయుట చూచి పొంగిపోయారు. ఈ యువకుల వుత్సాహంచూస్తే తాను యువకుడుగానుండి చూపించిన ఉత్సాహము జ్ఞాపకమొస్తున్నదన్నారు. సంగమేశ్వరం ప్రాజెక్టు, వెలుగోడు ప్రాజెక్టు, కడప-కర్నూలు కాల్వ బోతుతవ్వుట, గాజులదిన్న ప్రాజెక్టు; యివి సాధిస్తే జిల్లా కరువునుండి రక్షించబడేది. ఇంతవరకు ఆందోళన లేకపోవుటవలన సాధించలేకపోయారు. ఇప్పుడే ప్రారంభించారు. దీన్ని తీవ్రపరచండి. తప్పక సాధించగలుగుతారని ఆశీర్వదించారు.

జిల్లాలో సంగమేశ్వరము, వెలుగోడు, గాజులదిన్నె, జేకు, అహోబిలము మొదలగు ముఖ్య ప్రాజెక్టులు - తదితరమైన ప్రాజెక్టులు కావాలని ప్రభుత్వమును కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

రైతుసంఘ డెలిగేట్లు

మధ్యాహ్నము 2 గంటలకుడెలిగేట్ల సమావేశము. 60 మంది వివిధ ప్రాంతములనుండి వచ్చారు. అన్నిరకముల నిలువ ప్రత్తిని 1944-45 సంవత్సరం ఫ్లోరింగు రేటుకు ప్రభుత్వమే కొనవలయునని, వేరుసెనగ ధర మణుగు 13 రు. 2-8-0 కావాలని, వ్యవసాయ పనిముట్లు విరివిగా సప్లయి చేయాలని, వడ్లు లెవీపథకములో ధనిక రైతుల నుండి మాత్రము మిగులు ధాన్యము వసూలుచేయాలని, తీర్మానించారు. చీమూరు, ఆస్తి, కులశేఖరపట్నంఉరిశిక్షలురద్దుచేయాలన్నారు. జాతీయప్రభుత్వ స్థాపనకొరకు, జాతీయైక్యత కొరకు జాతీయ నాయకులుకదలాలి. జాతీయ ఐక్యత స్థాపనకొరకు కాంగ్రెసు-లీగు ఐక్యత సాధించాలని-సంయుక్త మంత్రివర్గాల ఏర్పర

వ్యవసాయాదాయాలపై పన్నును బలపరచాలి

ది 17-4-45 వ తెనాలిలో శ్రీ కడియాల గోపాలరావుగారి అధ్యక్షతను జరిగిన ఆంధ్ర రాష్ట్రరైతుసంఘ కార్యవర్గ సభలో యీ క్రింది తీర్మానం ఏకగ్రీవంగా అంగీకరించ బడింది :

ప్రస్తుతమున్న భూమిశిస్తు విధానంవల్ల బీద రైతులపై హెచ్చుగా భారము పడుచున్నది. కుంట, సెంటు, పండించే ఆసామి ఏ రేటున శిస్తుచెల్లిస్తున్నాడో పెద్ద పెద్ద ఖండ్రికలను సేద్యంచేస్తున్న భూస్వాములు కూడా అదే రేటున శిస్తు చెల్లిస్తున్నారు. జమీందారులు, పెద్ద భూస్వాములు. భూములపై యిప్పుడు గుంజుతున్న అధికాదాయాలకు ఏవిధమైన పన్ను లేకుండా తప్పించు కొంటున్నారు. ఈనాటి భూమిశిస్తు విధానంపూర్తిగా మారాలి. ఈ శిస్తువిధానం స్థానే కనీస ఆదాయమును మినహాయించి ఆపై ఆదాయాలపై వృద్ధి క్రమానుగతంగా పన్ను విధించాలని రైతుసంఘాలు చిరకాలం నుండి ఆందోళనచేస్తున్నాయి. ఈ సూత్రమును అఖిలభారత కాంగ్రెసు ఆమోదించింది. అనేక ఆర్థిక శాస్త్రవేత్తలు బలపరచారు. బెంగాలు, బీహారు, అస్సాం రాష్ట్రములలో వ్యవసాయపుటాదాయాలపై పన్ను విధించ బడుతోంది. మన మద్రాసు ప్రభుత్వం యీ సూత్రిమునంగీకరిస్తూ వ్యవసాయపు టాదాయాలపై పన్ను విధించుటకు పూనుకొన్నందుకు ఈ కమిటీవారు తమ ఆమోదమును వెల్లడిస్తున్నారు.

ప్రభుత్వం తమ ప్రకటనలో తెల్పినట్లు బీద రైతులపై పన్నుభారం తొలగించేందుకు వెంటనే పూనుకోవాలి. నేటి భూమిశిస్తు విధానమును రద్దుజేసి, రు 250/- లోపు ఆదాయం గలవారిపై శిస్తును తొలగిస్తూ, ఆపై ఆదాయాలపై వృద్ధి క్రమానుసారంగా పన్ను విధించవలసినదిగా మద్రాసు ప్రభుత్వమును కోరుచున్నాము.

చిరకాలమునుండి రైతుసంఘాలు వాంఛించుచున్న వ్యవసాయపు టాదాయాలపై పన్నును రంగా, రామచంద్రారెడ్డి మొదలగువారు వ్యతిరేకించుటను యీ కమిటీ ఖండించుచూ, వీరి వ్యతిరేకత రైతాంగంయొక్క అభిప్రాయమును వ్యక్తీకరించుటలేదని యీ కమిటీ తెలియజేయుచున్నది.

రైతులు, రైతుసంఘాలు ఈ బిల్లును బలపర్చుచూ పైసూచనలను ప్రభుత్వానికి మే 21 లోపల తెలియజేయాలి. మహజర్లు, మీటింగులద్వారా ఆందోళన కొనసాగించవలసినదిగా యీ కమిటీ రైతాంగమును కోరుచున్నది.

★

శ్రీ పండ్లూరి వెంకటసుబ్బారెడ్డిగారి అధ్యక్షతను 13-4-45 వ సమావేశమైన ఆత్మకూరు తాలూకా (నెల్లూరుజిల్లా) రైతువర్కర్ల సభలోను, 11-4-45 వ పేట రామారావుగారి అధ్యక్షతను జరిగిన తిరుపూరుతాలూకా రైతుసంఘకార్య నిర్వాహక వర్గ సభలోను వ్యవసాయాదాయపు పన్నును బలపరుస్తూ యీ క్రింది తీర్మానం ఆమోదించబడ్డది.

మద్రాసు ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నవ్యవసాయాదాయపు పన్ను చట్టాన్ని బలపరుస్తూ, 250 రూపాయలకు తక్కువ ఆదాయంవచ్చే రైతులపై భూమిశిస్తును రద్దుచేయాలనే అంశాన్ని కూడా చట్టంలో చేర్చాలని, రు.250 లకు పైబడి ఆదాయం వచ్చే రైతులపై భూమివిటద్దిగాక, ఆదాయాన్నిబట్టి వ్యవసాయ ఆదాయంపై పన్ను విధించునట్లుగా చట్టాన్ని సవరించాలని, ప్రతి యెకరాసికి పన్ను విధించే ప్రస్తుత శిస్తువిధానాన్ని రద్దు చేస్తూకూడా మరొక బిల్లును త్వరలోనేప్రవేశ పెట్టాలని తీర్మానించడమైనది.

★

పాడిగ్రాం ప్రాజెక్టు నిర్మించాలి

ఇటీవల ఉత్తర విశాఖజిల్లాలో ఆంతరా ఎస్టేటుకు సంబంధించినచేపగ్రామంలో డాక్టరు గురుమూర్తిగారి అధ్యక్షతను పాడిగ్రాం ప్రాజెక్టు మహాసభ జరిగింది. 15 గ్రామాల నుండి 700 మంది రైతులు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.

కరణాలద్వనులమధ్య డాక్టరు గురుమూర్తిగారు లేచి ఉత్తర విశాఖలో సంవత్సరాంతర బడి అలాధారాలకు మరమ్మతులులేక పంటలు మాడిపోతున్నాయనీ, దీనికి తగినట్లుగా గత 3 సంవత్సరాలుగా కరువుకాటకాలచేత ప్రజలు తినతిండి, కట్టబట్టలేక, కుటుంబాలకు కుటుంబాలు నశిస్తున్నారనీ, ప్రభుత్వం ఆహారపదార్థాలను యితర ప్రదేశాలనుండి తెవలసివచ్చిందనీ ఉపన్యసించారు. వారింకా ఇలా అన్నారు: "మనం ప్రభుత్వంపై ఆధారపడి దేనిని ముడుచుకొని కూర్చుంటే మన ప్రాణంకే ముప్పువాటిల్లుతుంది. మనం వ్యాపారపంటలు వేయడం పూర్తిగామాని, ఆహార పంటలపైనే కేంద్రీకరించాలి. ఇలాచేస్తేనే కొనఊపిరితోనైనా జీవించగల్గుతాం."

అధికాహారోత్పత్తికిగాను పాడిగ్రాం ప్రాజెక్టు నిర్మాణావశ్యకతను తెలియజేస్తూ, 1906 నుంచి వేస్తూవచ్చిన ప్లానులు అమలు జరుపకపోవడం శోచనీయమని అధ్యక్షులు అన్నారు. ప్రాజెక్టుకు కావలసిన అప్పులు 20 సంవత్సరాలలోపుగా రైతులే చెల్లించు కుంటామని చెప్పుకున్నా, జమీందార్లుగాని, ప్రభుత్వంగాని ఈ అత్యవసర కార్యక్రమానికి పూనుకోకపోవడం దారుణమైన విషయమన్నారు. ఉపన్యాసాన్ని ముగిస్తూ ప్రాజెక్టుకై ఉత్సాహంతో కృషిచేయాలని, తనశక్తి కొలదీ సహాయపడగలనని అధ్యక్షులు రైతులను ఉత్తేజకరంగా ఉద్బోధించారు.

పిమ్మట పాడిగ్రాం ప్రాజెక్టు నిర్మాణం మూలంగా 8 వేల ప్రజలకు మరికొంత ఆహారధాన్యం లభిస్తుందని తెలియజేస్తూ, ప్రభుత్వంతోను, జమీందార్లతోను ప్రాజెక్టు విషయంలో సంప్రదింపులు జరిపి, కార్య సాధనకు తక్షణం పూనుకోవాలని, తమ కోర్కె తీరేవరకు రైతుప్రజలు తీవ్రాందోళన చేయాలని పత్రికలుకూడా యీ విషయంలో ఆందోళనసలిపి సహాయపడాలని తీర్మానం ఆమోదింపబడింది.

జమీందార్లతో సంప్రదింపులు జరిపి వ్యవహరించడానికి ఈ క్రింది సభ్యులతో ఒక సంఘం యెన్నుకోబడింది.

1. కొప్పంగర్తి రామలింగయ్య.
2. గోదావరసింహం ఎం.ఏ.ఎల్.ఎల్.బి.
3. బెండాళం అప్పలనాయుడు.

కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన రుమేనియాలో నూతన జీవితం

[ఈ వ్యాసం హిందూస్థాన్ టైమ్స్ పత్రికనుంచి సేకరించబడింది. రుమేనియాలో కమ్యూనిస్టుల నాయకత్వాన జమీందారుల భూమి లాక్కొని రైతులకు ఎలా పంచబడిందో తెలుపుతూంది. ఎర్రసైన్యం దేశాన్ని విముక్తి చేసింది. కమ్యూనిస్టులు రైతులకు భూమినిచ్చారు. వాస్తవం యిలా వుంటే రైతునాయకులమని దబ్బావాయించుకునే రంగా ప్రభృతులు ఎర్రసైన్యంపైన, కమ్యూనిస్టులపైన రైతులకు విరోధులని దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ వ్యాసం వారి మాటలు అబద్ధాలనీ, రంగా కమ్యూనిస్టులకేగాక రైతుల శ్రేయస్సుకే విరోధి అని రుజువుచేస్తుంది.]

రుమేనియాలో నాజీ అనుకూలములైన కూలద్రోసిన తరువాత కమ్యూనిస్టు నాయకత్వం క్రింద ప్రభుత్వం ఏర్పడింది. అధికారంలోకి రాగానే ఈ ప్రభుత్వం ఏమిచేసిందో చూద్దాం. వచ్చిన మూడువారాలకే గ్రామ జీవితంలో మహోజ్వల నూతన వ్యవస్థను స్థాపించింది. వ్యవసాయ రంగంలో విప్లవకరమార్పులు చేసింది. ఎవ్వరికీ 50 హెక్టార్లకన్నా ఎక్కువభూమిఉండకూడదు: భూమిపై ప్రతికే వ్యక్తివారికి కనీసం 5 హెక్టార్లన్నా ఉండితీరాలి. (ఒక హెక్టారంటే సుమారు 2½ ఎకరాలు). ఇదే ఈ కొత్త ప్రభుత్వం వ్యవసాయ రంగంలో అనుసరిస్తున్న ప్రధాన సూత్రం.

పెద్దపెద్ద భూస్వాముల వద్దనుండి 50 హెక్టార్లు పోను మిగతా భూమినంతా ప్రభుత్వం స్వాధీన పరుచుకొంది. బీద రైతులకు, భూమిలేని రైతులకు పంచియిచ్చింది. దీనికి సంబంధించిన చట్టంతోపాటు ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. అందులో యిలావుంది; "పేదరైతులకు, భూమిలేని రైతులకు భూమి ఇవ్వబడుతుంది. యుద్ధరంగంలో హిట్లరు మూకల నెదిరించి పోరాడుతున్న రైతుల విషయం ముందుగా ఆలోచిస్తాము." పశువుల మేతకు బీళ్ళు మొదలైన సౌకర్యాలు లేని గ్రామాలకు అందుకొరకు భూమిఇవ్వబడును. మోడల్ వ్యవసాయ క్షేత్రాలకోసం ప్రభుత్వం కొంత భూమి తీసుకొంటుంది. పట్టణ ప్రజల, కార్మికుల, ఉద్యోగుల అవసరాలకోసం ప్రతి పట్టణానికి కొంతభూమి ప్రత్యేకించ బడుతుందని ఈ ప్రకటన స్పష్టపరిచింది.

ఈ విషయం అంతటిలోను కార్మికుల మాట వచ్చిందొక్కమారే. రుమేనియా వ్యవసాయకదేశం. రైతును తృప్తిపరచడం ప్రప్రధానం. అంతవరకు పట్టణ కార్మికుడు తన సంగతి తాను చూసుకోవలసిందే. ఇదీ రుమేనియా కమ్యూనిస్టు నాయకుల దృక్పథం.

పెద్దపెద్ద జమీందార్ల ఆస్తిలో, తనకు 50 హెక్టార్లు పోను మిగతా దానిని బీదరైతులకు పంచుతారు. ఆ 50 హెక్టార్లను జమీందారు తన ఇష్టం వచ్చిన భూమిలో ఎందుకోవద్దు, కాని అదంతా ఒకేచోట ఉండాలి. ఒక జమీందారుకి ఎన్నెన్ని ప్రదేశాల్లో, ఎంతెంత భూమి ఉన్నా అదంతా ఒకే ఎస్టేటుగా ఎంచబడుతుంది. ఇందుమించు రుమేనియా అంతటా భూములు గల జమీందార్లెందరో ఉన్నారు.

ఈ విధంగా ప్రతివారి అవసరాలకు తగినట్లు భూమి పంపకం తలపెట్టింది రుమేనియాలో కమ్యూనిస్టు నాయకత్వాన ఏర్పడిన ప్రభుత్వం. కాని కొన్ని తరగతుల వారిని పూర్తిగా నిరాధారులను చేస్తూంది. వీరెవరు? (1) రుమేనియాలో ఉన్న జర్మన్ కుటుంబాలు. వీరందరూ హిట్లరుకి బంటులుగా పనిచేశారు. (2) రుమేనియాను యుద్ధంలోకి దించిన ద్రోహులు. (3) జర్మన్ల పక్షంచేరి మిత్రమండలిపై కత్తిదూసినవారు. (4) ఎక్కడో అస్థానం ఏర్పరచుకొని, తమ పొలాల మొహమెలా ఉంటుందో ఎరుగనిజమీందార్లు. ఈమూడు తరగతుల ప్రజలకు ప్రభుత్వం సూదిమొనంత భూమినికూడ ఇవ్వదలచుకోలేదు. ఈమూడు తరగతుల్లో మూడో తరగతి బహుఅరుదు. ఎందువల్లనంటే రుమేనియా జమీందార్లు చాల వరకు తమ ఎస్టేట్లలోనివసించే రకమే.

ప్రతి జిల్లాలోను రైతుమహాసభలు రైతు కమిటీల నెన్నుకుంటాయి. పై చట్టాన్ని అమలుజరిపే అధికారం ఈ కమిటీలదే. ఈ కమిటీలు భూమిలేనివారి జాబితాను, భూస్వాముల జాబితాను తయారుచేస్తాయి. పంచిపెట్టడానికి తమప్రాంతంలో ఎంత భూమి వుందీ లెక్కలుతీస్తాయి. చట్టప్రకారం పంపకాలు జరుపుతాయి. ఈ విషయంలో ఏమైనా తగాదాలువస్తే రైతుసంఘాల ప్రతినిధులుగల మరోకమిటీ పరిష్కరిస్తుంది.

ఈ భూములకు విలువకట్టే విషయంలో వాటి పంటనుబట్టి కడతారు. ఈ చట్టాన్నిబట్టి భూమిని పొందినవారు పదోవంతు ధరవస్తురూపంగాగాని, ధనరూపంగాగాని చెల్లిస్తారు. మిగతాది వాయిదాలనుబట్టి, అదివరకే కొంత భూమి ఉన్నవారికి పదేళ్లు, ఏమీ భూమి లేనివారికి 20 ఏళ్ళు గడువుంటుంది. భూమిలేని రైతులు మొదటి పదో వంతునైనా మూడేళ్ళదాకా చెల్లించనక్కరలేదు. ఈవిధంగా భూమి పొందినవారు ముందుగా వ్యవసాయశాఖమంత్రి అనుమతిలేనిదే వాటిని తాకట్టు పెట్టడంగాని, కౌలుకు ఇవ్వడంగాని అమ్మడంగాని చేయరాదు.

('హిందుస్థాన్ టైమ్సు' నుండి)

ప్రజాసేవకులే దొంగమార్కెటును పట్టుకోగల్గుతారు

ఈ సంవత్సరం మార్కెట్టుకు సప్లయి అవుతున్న పలుగులు, పారలు, బండిపట్టాలను కంట్రోలు ధరలకు రైతుల కందజేయడానికి కృష్ణాజిల్లా రైతుసంఘం తీవ్రకృషి చేస్తోంది. బెజవాడకు సప్లయి అవుతున్న యినుమును రైతుల కందకుండా దొంగమార్కెటుకు దాట వెయ్యాలని వర్తకులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఈ దొంగనిల్వలను బయటికి తీయడానికి రైతుసంఘం, కమ్యూనిస్టులు నిఘా వేసి ఉంచారు.

ఏప్రిల్ 19వ తేదీని మునగాల పరగణా రైతుసంఘ కార్యదర్శి బోటు సత్యనారాయణ పరగణా రైతులకుగాను వ్యవసాయ పనిముట్లు, కిటికీచువ్వ కొనేందుకు బెజవాడ మార్కెటు అంతా గాలించారు. ప్రతి కొట్టువారూ మా దగ్గర సరుకులేదంటే మాదగ్గర లేదన్నారు. చివరకు ఇనుప కొట్ల బజారులోవున్న చుండూరు వెంకట నాగభూషణం గారి కొట్లోవున్న గుమస్తా బొలిశెట్టి కుటుంబరావు దొంగమార్కెటు రేట్లకు కిటికీచువ్వ, నాగలికర్రు, పలుగులు సప్లయి చేస్తానన్నారు. కిటికీచువ్వ మణుగు 1కి రు. 17-0-0 లు, నాగలి కర్రు మణుగు 1కి రు. 12-0-0, గడ్డపలుగు 1కి రు. 5-8-0 చొప్పున దొంగ మార్కెటు ధరలకు బేరం ఖాయపడింది. అయితే సరుకుమాత్రం ఆ వర్తకుడువున్న కొట్టులోలేదు. మాయాబజారులో నుండి సరుకు తెప్పిస్తాననివర్తకుడు చెప్పాడు. రైతువర్కరు జరిగిన విషయాన్నంతా జిల్లారైతు సంఘ ఆఫీసులో చెప్పాడు.

సాయంత్రం మార్కెటుకు వెళ్ళి రైతు వర్కరు బొలిశెట్టి కుటుంబరావుకు చుండూరు వెంకట నాగభూషణం కొట్టులో రు. 10/-ల నోటుయిచ్చి కిటికీ చువ్వ, నాగలి కర్రులు యిదివరకే ఖాయపడ్డ దొంగమార్కెటు ధరలకు కొన్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న రైతు వర్కర్లు, స్థానిక కమ్యూనిస్టులు యీ దొంగవ్యాపారి సరుకుతెమ్మని పంపిన మనుష్యులపై నిఘావేసి అతని రహస్యగోడామును కనిపెట్టారు. ఈ రహస్య గోడౌను పప్పు బజారులోవున్న పండ్లకొట్టులోవుంది.

ఆ రాత్రి సత్యనారాయణ పురంలో గూడా రైతు వర్కరుకి ఇంకొక వర్తకుడు కిటికీచువ్వ రు. 50 లకు సప్లయి చేశాడు.

21 వ తేదీన యినుము కొన్న రైతు వర్కరు జిల్లారైతు సంఘ సహాయంతో జరిగిన విషయాన్నంతా బెజవాడ సబ్‌కలెక్టరు గారికి రిపోర్టుచేశాడు. ఆ రోజుననే సబ్‌కలెక్టరు వుత్తర్వు ప్రకారం యిద్దరు డిప్యూటీ కమర్షియల్ టాక్సుఆఫీసర్లు రైతువర్కర్లతో మార్కెటుకు వెళ్ళి గోడౌనును పట్టుకున్నారు. వర్తకుడు లేని కారణంచే గోడౌనుకు సీలు వేసి మరునాడు వర్తకుని ఎదుట సీలు పగుల గొట్టగా గోడౌములో దాదాపు 8, 10 అడుగుల పొడవుగల 86 నాగలి కర్రులు, నాటుమేకులు, మరమేకులు, గొలుసులు, గొళ్ళెములు, గరిటెలు, అరఅంగుళం ఒక కిటకీ చువ్వ మొదలైనవి వున్నాయి. ఇదంతా గవర్నమెంటు అజమాయిషీలోకి తీసుకున్నారు.

ఇది జరిగిన అనంతరం 24 వ తేదీన జిల్లా రైతుసంఘ ఆఫీసు సెక్రటరీ కమర్షియల్ టాక్సు ఆఫీసరుగారి దగ్గరకు వెళ్ళి దొంగ మార్కెటు కష్టాలు, రైతులకు యినుము సప్లయి చేయుటలో రైతుసంఘం చేస్తున్న కృషిని వివరించాడు.

ఆఫీసరు రైతుసేవకులు చేస్తున్న కృషిని ప్రశంసించి మాటూరి బాలకృష్ణయ్యగారికొట్లో 200 పలుగులు కంట్రోలు ధరకుకొని రైతులకు సప్లయి చేయడానికి ఆర్డరు వేశారు. ఆ 200 పలుగులను జిల్లా రైతుసంఘం రైతులకు పంచింది.

★

ఓవర్‌సీరు లంచగొండితనం

మెంటేపూడి భీమవరం తాలూకాలో ఒకగ్రామం. గ్రామానికి పడమరదిశగా వీరవాసరం రెండవనెంబరు కాలువఉన్నది. గ్రామస్తుల, పశువుల ఉపయోగార్థం మంచినీళ్ళ చెరువుఒకటి కాలువకు పడమరలోనేఉన్నది. ఈగ్రామం తాలూకు 150 యకరాలు కాలువ క్రింద సాగౌతున్నది. మెంటేపూడికి దిగువన ఉన్న మద్భపురి గ్రామరైతులు తమ భూములకు నీటిపారుదల సక్రమంగా లేనందున ఆందోళనచేస్తూ వచ్చారు.

లంచాలుతినడంలో ఆరితేరిన పెనుమంట్ర ఓవర్‌సీరు రు. 1100 లు లంచం పుచ్చుకుని మరీ నీటివంతు యిచ్చారు ఆగ్రామరైతులకు.

18—4—45 న యీ ఓవర్‌సీరు మెంటేపూడి వచ్చారు. గ్రామపెద్దలీ అవకాశం తీసుకొని ఓవర్‌సీరును కలుసుకున్నారు. తమ యిబ్బందులన్నీ చెప్పుకుని భూములకు నీరు సప్లయి చేయమని అడిగారు. ఓవర్‌సీరు నీరు యివ్వబడదని మొదట పెడసరంగా జవాబిచ్చారు. మద్భపురిగ్రామస్తులు డబ్బు ఖర్చుపెట్టుకొని నీరు సంపాదించుకున్నట్లు, కాముగూడా రు. 150 లు చెల్లించు కుంటే నీరు యివ్వబడుతుందని జంకూగొంకూలేక వెళ్ళబెట్టాడు. రైతులు యెంత ప్రతిమాలుకున్నా, ససేమిరా వారిమొరాలకించలేదు. పైపెచ్చు మందిపడి తనను తృప్తి చేయకపోతే వారిపైన కేసులు బనాయిస్తానని బెదరించి వెళ్ళిపోయాడు.

ప్రక్కనే ఉన్న ఓవర్‌సీరు గుమాస్తా రు 100 లకు వ్యవహారం పైసలుచేసుకోమని మధ్యవర్తిగా రైతులకు చెప్పనారంభించాడు. ధైర్యస్థుడైన ఒక రైతు లంచాలు, కొండాలు యివ్వమనీ, తమ న్యాయాన్ని తమ శక్తిద్వారా సాధించుకోగలమనీ నిర్భీతిగా సమాధానమిచ్చాడు.

ఓవర్‌సీరు తిరిగి సాయంత్రం తన సిబ్బందితో మద్భపురి రైతులను వెంటపెట్టుకుని మెంటేపూడి కాలువ వంతెనవద్దకు వచ్చారు. మెంటేపూడి కాలువపైనున్న కర్రవంతెనను మద్భపురి రైతులచేత లాగివేయించి, గ్రామస్తుల కిబ్బంది కలిగించాలని ఓవర్‌సీర్ సంకల్పించాడు. మెంటేపూడి గ్రామవాసులీ విషయం తెలిసికొని ఓవర్‌సీర్ వద్దకు పరుగెత్తివెళ్లారు. వంతెన తీసివేస్తే గ్రామస్తులకు, పశువులకు సంభవించే ఇక్కట్లు వర్ణించారు. ఓవర్‌సీర్ తన మూర్ఖపుపట్టు వదల్లేదు. మద్భపురి గ్రామస్తులు కూడా వంతెన పీకివేయడాని కయిష్టత సూచించారు. పీకివేయకపోతే మొగలో కాలువతూము బిగిస్తానని ఓవర్‌సీరు బెదరించడంవల్ల, విధిలేక మద్భపురి ప్రజలు వంతెన లాగివేశారు.

ఈ వంతెన పూడపీకడంవల్ల గ్రామస్తుల నిత్యజీవితం కష్టసాధ్యమయింది. చెరువునుండి మంచినీళ్ళు తెచ్చుకొనుటకు, వ్యవసాయ మరమ్మతులు చేసుకొనుటకు, ప్రయాణీకుల రహదారికి విపరీతమైన యిబ్బంది యేర్పడింది. ప్రభుత్వం వెంటనే కలుగజేసుకొని ఈ ఓవర్‌సీరు లంచగొండితనాన్ని, అక్రమాలను అరికట్టి ప్రజల హక్కులను కాపాడాలి.

ఇట్లు,
కొల్లా వెంకటరత్నం.

నాగేశ్వర్రాయ వర్ధంతిసభలు

"ఆంధ్రత్వం అంటే ఊహకుమాత్రమే అందేరోజుల్లో నాగేశ్వర్రావుగారు ముందుకు వచ్చి మనకు వ్యక్తిత్వం నిలుపుకొనే మార్గం చూపించార"ని చెప్పి 11-4-45 వ తేదీన బెజవాడలో జరిగిన కాశీనాధుని నాగేశ్వర్రావుగారి సప్తమ వర్ధంతి సభలో శ్రీ పాటిబండ్ల అప్పారావుగారు 'దేశోద్ధారకుని'కి జోహారులర్పించారు. నిద్రాణమైన ఆంధ్రజాతి కనులువిప్పుతున్న రోజుల్లో కాశీనాధుని నాగేశ్వర్రావు పంతులుగారురంగంలోకి వచ్చారు. ఆంధ్రుల్ని మేల్కొలిపి, ఆంధ్రోద్యమానికి బాటలువేసి, విజ్ఞానవికాసాలకు మార్గం చూపిన మహానుభావుల్లో ఒకరు పంతులుగారు. ఆ ఆంధ్రోద్యమం శాఖోపశాఖలుగ పెంపొంది, ఆంధ్రజాతి చైతన్యవంతమయిందీనాడు. నేటి ఆంధ్రదేశం నాగేశ్వర్రావుపంతులుగారికి కృతజ్ఞతాపూర్వక జోహారులర్పించింది. రాష్ట్ర మంతటా పంతులుగారి వర్ధంతిసభలు జరగడం ఇదే మొదటి సారేమో.

"ఆంధ్రపత్రిక అనేకమ్న మనకిచ్చి ప్రపంచాన్ని అవగాహన చేసుకోగల అవకాశాన్ని మొట్టమొదట ప్రసాదించిన పుణ్యమూర్తి" అని అప్పారావుగారు అంజలు లర్పించారు.

కష్టజీవుల కాపుడు

"నాగేశ్వర్రావుగారి దేశసేవకు మూలం వారి విశాల హృదయం. సామాన్య ప్రజల జీవితాన్ని, కష్టసుఖాలను సానుభూతితోఅర్థం చేసుకున్నవారు నాగేశ్వర్రావుగారు. అకష్టాల నివారణకే వారి ధనాన్ని, శక్తిని వినియోగించారు. ప్రజాసామాన్యం తన హక్కుల్ని సాధించుకోడానికి దినపత్రిక ఒక గొప్పసాధనం. అలాంటి సాధనాన్ని ఆంధ్రజాతికి మొట్టమొదట ప్రసాదించింది పంతులుగారు" అని కంభపాటి సత్యనారాయణగారు "విశ్వదాత"ను కొనియాడారు. మల్లాది చంద్రశేఖరరావుగారు, సభకధ్యక్షత వహించిన డాక్టరు ఘంటసాల సీతారామయ్యగారు నాగేశ్వర్రావు గారు తమ శక్తిని ప్రజాక్షేమంకోసం ఎలావినియోగించారో ఉదహరిస్తూ కొన్ని ఘటనలను వర్ణించారు.

"ఒక మహదాదర్శానికి జీవితం అంకితం చేసినవారే ఆచంద్రార్కం నిలచిఉంటారు. ఆ కాలిశాలోకి వస్తారు పంతులుగార"ని శ్రీ ఆచంట లక్ష్మీపతిగారు జోహారు లర్పించారు.

గుంటూరులో దేశోద్ధారకుని వర్ధంతిసభకు దేశభక్త కొండ వెంకటప్పయ్యగారు అధ్యక్షతవహించారు. నిరంతరం దేశ సేవయందు, ఆంధ్రోద్యమంకోసం పంతులుగారు తనపవిత్ర జీవితాన్నెలా గడిపారో వెంకటప్పయ్యగారు వివరించారు. ఆంధ్రవాఙ్మయానికి, కళలకూ నూతనోత్తేజాన్ని కలిగించిన 'కళాప్రపూర్ణు'ని సుప్రసిద్ధచారిత్రకపరిశోధకులు శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు వినుతించారు. శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్యగారు, శ్రీ జంధ్యాల పాపయ్యగారు శ్రీశివశంకరశాస్త్రిగారు పంతులుగారి వివిధగుణ గణాలను సంస్మరించారు.

నెల్లూరు, భీమవరం, వీరులపాడు, తిరుపూరు, నాకినాడ, సికింద్రాబాదు మొదలయిన ప్రాంతాల్లో పంతులుగారి వర్ధంత్యుత్సవాలు జరిగాయి.

పంతులుగారు ఒక్క ఆంధ్రోద్యమానికే కాదు పట్టుగొమ్మ. దేశంలో ఆసేతుశీతనగం సాగుతూన్న భారత స్వాతంత్ర్యోద్యమానికి ఆయన గావించిన సేవ అమూల్యం. ఆపవిత్ర స్వాతంత్ర్యసమరంలో కాకలుదీరిన యోధుడాయన. ఆంధ్రజాతీయోద్యమాన్ని, విశాలజాతీయోద్యమానికి చేదోడువాదోడుగానడుపకృషి చేసిన చిత్తశుద్ధిగల దేశభక్తుడని అన్ని సభల్లోను గణుతించారు.

వర్ధంతిసభలు జరిపి, తీర్మానాలు చేసినంతమాత్రాన మనపని తీరిపోలేదని ఉపన్యాసకు లందరూ గుర్తించారు. నాగేశ్వర్రావుగారు వెదజల్లిన భావాలు, రేకెత్తించిన జాతీయత ఎంతగా వికసించిందీ, వారు తలపెట్టిన ఈ సదుద్యమాలు ఏయేరీతుల వ్యాప్తిచెందిందీ, అంచనా వేసుకోవాలి. వాటిని ఇంకా విస్తరింపజేసి, జాతినిమరోస్థాయికి తీసుకుపోడానికి కార్యక్రమం వేసుకోవడమే వారిని తగువిధంగా సంస్మరించడ మవుతుందని పాటిబండ్ల అప్పారావు, కొండ వెంకటప్పయ్య, కొమండూరి శఠకోపాచారిగార్లు మొదలయిన ఉపన్యాసకులు హెచ్చరించారు. ముఖ్యంగా నాగేశ్వర్రావుగారి జీవితచరిత్రలేని కొరత వెంటనే తీర్చాలని, ఈ జీవితచరిత్రను పాఠశాలల్లో పాఠ్యగ్రంథంగాకూడా నిర్ణయించాలనీ కోరారు.

దక్షిణ విశాఖజిల్లా రైతు మహాసభ

కశింకోట
మే 5, 6 తేదీలలో

●

అధ్యక్షులు :
ఉనుమర్లపూడి సీతారామారావుగారు

ప్రారంభకులు :
డాక్టర్ పాలకోడేటి గురుమూర్తిగారు
(ఆంధ్ర మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు)

పతాకోత్సవం :
మానికొండ సూర్యావతిగారు
(రాష్ట్ర మహిళాసంఘ ఆర్గనైజర్)

డాక్టర్ అచ్చమాంబ, పుచ్చలపల్లి సుందరయ్య, నందూరు ప్రసాదరావుగారలు సభకు వస్తున్నారు.

నాటకాలు, బుర్రకథలు, సోవియట్, ఆరోగ్య, పశు, కరువు ప్రదర్శనములు ఉండును.

వ్యవసాయాదాయాలపై పన్నును బలపరచాలి

ది 17-4-45 వ తెనాలిలో శ్రీ కడియాల గోపాలరావుగారి అధ్యక్షతను జరిగిన ఆంధ్ర రాష్ట్రీ రైతుసంఘ కార్యవర్గ సభలో యీ క్రింది తీర్మానం ఏకగ్రీవంగా అంగీకరించ బడింది:

ప్రస్తుతమున్న భూమిశిస్తు విధానంవల్ల బీద రైతులపై హెచ్చుగా భారము పడుచున్నది. కుంట, సెంటు, పండించే ఆసామి ఏ రేటున శిస్తుచెల్లిస్తున్నాడో పెద్ద పెద్ద ఖంద్రికలను సేద్యంచేస్తున్న భూస్వాములు కూడా అదే రేటున శిస్తు చెల్లిస్తున్నారు. జమీందారులు, పెద్ద భూస్వాములు, భూములపై యిప్పుడు గుంజుతున్న అధికాదాయాలకు ఏవిధమైన పన్ను లేకుండా తప్పించు కొంటున్నారు. ఈనాటి భూమిశిస్తు విధానంపూర్తిగా మార్చబడాలనీ, ఈ శిస్తువిధానం స్థానే కనీస ఆదాయమును మినహాయించి ఆపై ఆదాయాలపై వృద్ధి క్రమానుగతంగా పన్ను విధించాలనీ రైతుసంఘాలు చిరకాలం నుండి ఆందోళనచేస్తున్నాయి. ఈ సూత్రమును అఖిలభారత కాంగ్రెసు ఆమోదించింది. అనేక ఆర్థిక శాస్త్రవేత్తలు బలపరచారు. బెంగాలు, బీహారు, అస్సాం రాష్ట్రములలో వ్యవసాయపుటాదాయాలపై పన్ను విధించ బడుతోంది. మన మద్రాసు ప్రభుత్వం యీ సూత్రమునంగీకరిస్తూ వ్యవసాయపు టాదాయాలపై పన్ను విధించుటకు పూనుకొన్నందుకు ఈ కమిటీవారు తమ ఆమోదమును వెల్లడిస్తున్నారు.

ప్రభుత్వం తమ ప్రకటనలో తెల్పినట్లు బీద రైతులపై పన్నుభారం తొలగించేందుకు వెంటనే పూనుకోవాలి. నేటి భూమిశిస్తు విధానమును రద్దుజేసి, రు 250/- లోపు నికరాదాయం గలవారిపై శిస్తును తొలగిస్తూ, ఆపై ఆదాయాలపై వృద్ధి క్రమానుసారంగా పన్ను విధించవలసినదిగా మద్రాసు ప్రభుత్వమును కోరుచున్నాము.

చిరకాలమునుండి రైతుసంఘాలు వాంఛించుచున్న వ్యవసాయపు టాదాయాలపై పన్నును రంగా, రామచంద్రారెడ్డి మొదలగు వారు వ్యతిరేకించుటను యీ కమిటీ ఖండించుచూ, వీరి వ్యతిరేకత రైతాంగంయొక్క అభిప్రాయమును వ్యక్తీకరించుటలేదని యీ కమిటీ తెలియజేయుచున్నది.

రైతులు, రైతుసంఘాలు ఈ బిల్లును బలపరచుచూ పైసూచనలను ప్రభుత్వానికి మే 21 లోపల తెలియజేయాలి. మహాజర్లు, మీటింగులద్వారా ఆందోళన కొనసాగించవలసినదిగా యీ కమిటీ రైతాంగమును కోరుచున్నది.

★

శ్రీ పంట్లూరి వెంకటసుబ్బారెడ్డిగారి అధ్యక్షతను 13-4-45 న సమావేశమైన ఆత్మకూరు తాలూకా (నెల్లూరుజిల్లా) రైతువర్కర్ల సభలోను, 11-4-45 న పేట రామారావుగారి అధ్యక్షతను జరిగిన తిరువూరుతాలూకా రైతు సంఘకార్య నిర్వాహక వర్గ సభలోను వ్యవసాయాదాయపు పన్నును బలపరుస్తూ యీ క్రింది తీర్మానం ఆమోదించబడ్డది.

మద్రాసు ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న వ్యవసాయాదాయపు పన్ను చట్టాన్ని బలపరుస్తూ, 250 రూపాయలకు తక్కువ ఆదాయంవచ్చే రైతులపై భూమిశిస్తును రద్దుచేయాలనే అంశాన్ని కూడా చట్టంలో చేర్చాలనీ, రు.250 లకు పైబడి ఆదాయం వచ్చే రైతులపై భూమిశిస్తుగాక, ఆదాయాన్నిబట్టి వ్యవసాయ ఆదాయంపై పన్ను విధించునట్లుగా చట్టాన్ని సవరించాలనీ, ప్రతి యెకరాకి పన్ను విధించే ప్రస్తుత శిస్తువిధానాన్ని రద్దు చేస్తూకూడా మరొక బిల్లును త్వరలో ప్రవేశపెట్టాలని తీర్మానించడమైనది.

★

పాడిగ్రాం ప్రాజెక్టు నిర్మించాలి

ఇటీవల ఉత్తర విశాఖజిల్లాలో ఉంగరాడ ఎస్టేటుకు సంబంధించినబేసిగ్రామంలో డాక్టరు గురుమూర్తిగారి అధ్యక్షతను పాడిగ్రాం ప్రాజెక్టు మహాసభ జరిగింది. 15 గ్రామాల నుండి 700 మంది రైతులు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.

కరతాళధ్వనులమధ్య డాక్టరు గురుమూర్తిగారు లేచి ఉత్తర విశాఖలో సంవత్సరాంతర బడి జలాధారాలకు మరమ్మతులులేక పంటలు మాడిపోతున్నాయనీ, దీనికి తగినట్టుగా గత 3 సంవత్సరాలుగా కరువుకాటకాలచేత ప్రజలు తినతిండి, కట్టబట్టలేక, కుటుంబాలకు కుటుంబాలు నశిస్తున్నాయనీ, ప్రభుత్వం ఆహారపదార్థాలను యితర ప్రదేశాలనుండి తేవలసివచ్చిందనీ ఉపన్యసించారు. వారింకా ఇలా అన్నారు: "మనం ప్రభుత్వంపై ఆధారపడి చేతులు ముడుచుకొని కూర్చుంటే మన ప్రజలకే ముప్పువాటిల్లుతుంది. మనం వ్యాపారపంటలు వేయడం పూర్తిగామాని, ఆహార పంటలపైనే కేంద్రీకరించాలి. ఇలాచేస్తేనే కొనవూపిరితోనైనా జీవించగల్గుతాం."

అధికాహారోత్పత్తికిగాను పాడిగ్రాం ప్రాజెక్టు నిర్మాణావశ్యకతను తెలియజేస్తూ, 1906 నుంచి వేస్తూవచ్చిన ప్లానులు అమలు జరుపకపోవడం శోచనీయమని అధ్యక్షులు అన్నారు. ప్రాజెక్టుకు కావలసిన ఖర్చులు 20 సంవత్సరాలలోపుగా రైతులే చెల్లించు కుంటామని చెప్పుతున్నా, జమీందార్లుగాని, ప్రభుత్వంగాని ఈ అత్యవసర కార్యక్రమానికి పూనుకోకపోవడం దారుణమైన విషయమన్నారు. ఉపన్యాసాన్ని ముగిస్తూ ప్రాజెక్టుకై ఉత్సాహంతో కృషిచేయాలనీ, తనశక్తి కొలదీ సహాయపడగలననీ అధ్యక్షులు రైతులను ఉత్తేజకరంగా ఉద్బోధించారు.

పిమ్మట పాడిగ్రాం ప్రాజెక్టు నిర్మాణం మూలంగా 8 వేల ప్రజలకు యేరీతిగా ఆహారధాన్యం లభిస్తుందో తెలియజేస్తూ, ప్రభుత్వం జమీందార్లతో సంప్రదింపులు జరిపి, కార్యసాధనకు తక్షణం పూనుకోవాలనీ, తమ కోర్కె తీరేవరకు రైతుప్రజలు తీవ్రాందోళన చేయాలనీ పత్రికలుకూడా యీ విషయంలో ఆందోళనసలిపి సహాయపడాలనీ తీర్మానం ఆమోదించబడింది.

ప్రభుత్వంతోను, జమీందార్లతోను ప్రాజెక్టు విషయంలో సంప్రదింపులు జరిపి వ్యవహరించడానికి ఈ క్రింది సభ్యులతో ఒక సంఘం యెన్నుకోబడింది.

1. పొన్నలగడ్డ రామలింగయ్య.
2. గోదావరసింహం ఎం.ఏ.ఎల్.ఎల్.బి.
3. బెండాళం అబ్బాయినాయుడు.

కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన రుమేనియాలో నూతన జీవితం

●

[ఈ వ్యాసం హిందూస్థాన్ టైమ్స్ పత్రికనుంచి సేకరించబడింది. రుమేనియాలో కమ్యూనిస్టుల నాయకత్వాన జమీందారుల భూమి లాక్కొని రైతులకు ఎలా పంచబడిందో తెలుపుతూంది. ఎర్రసైన్యం దేశాన్ని విముక్తి చేసింది. కమ్యూనిస్టులు రైతులకు భూమినిచ్చారు. వాస్తవం యిలా వుంటే రైతునాయకులమని దబ్బావాయించుకునే రంగా ప్రభృతులు ఎర్రసైన్యంపైన, కమ్యూనిస్టులపైన రైతులకు విరోధులని దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ వ్యాసం వారి మాటలు అబద్ధాలనీ, రంగా కమ్యూనిస్టులకేగాక రైతుల శ్రేయస్సుకే విరోధి అని రుజువుచేస్తుంది.]

●

రుమేనియాలో నాజీ అనుకూలముఠాను కూలద్రోసిన తరువాత కమ్యూనిస్టు నాయకత్వం క్రింద ప్రభుత్వం ఏర్పడింది. అధికారంలోకి రాగానే ఈ ప్రభుత్వం ఏమిచేసిందో చూద్దాం. వచ్చిన మూడువారాలకే గ్రామ జీవితంలో మహోజ్వల నూతన వ్యవస్థను స్థాపించింది. వ్యవసాయ రంగంలో విప్లవకరమార్పులు చేసింది. ఎవ్వరికీ 50 హెక్టార్ల కన్నా ఎక్కువభూమి ఉండకూడదు; భూమిపై ప్రతికే ప్రతివారికీ కనీసం 5 హెక్టార్లన్నా ఉండితీరాలి. (ఒక హెక్టారంటే సుమారు 2½ ఎకరాలు). ఇదీ ఈ కొత్త ప్రభుత్వం వ్యవసాయ రంగంలో అనుసరిస్తున్న ప్రధాన సూత్రం.

పెద్దపెద్ద భూస్వాముల వద్దనుండి 50 హెక్టార్లు పోను మిగతా భూమినంతా ప్రభుత్వం స్వాధీన పరుచుకొంది. బీద రైతులకు, భూమిలేని రైతులకు పంచియిచ్చింది. దీనికి సంబంధించిన చట్టంతోపాటు ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. అందులో యిలావుంది; "పేదరైతులకు, భూమిలేని రైతులకు భూమి ఇవ్వబడుతుంది. యుద్ధరంగంలో హిట్లరు మూకల నెదిరించి పోరాడుతున్న రైతుల విషయం ముందుగా ఆలోచిస్తాము." పశువుల మేతకు బీళ్ళు మొదలైన సౌకర్యాలు లేని గ్రామాలకు అందుకొరకు భూమిఇవ్వబడును. మోడల్ వ్యవసాయ క్షేత్రాలకోసం ప్రభుత్వం కొంత భూమి తీసుకొంటుంది. పట్టణ ప్రజల కార్మికుల, ఉద్యోగుల అవసరాలకోసం ప్రతి పట్టణానికి కొంతభూమి ప్రత్యేకించ బడుతుందని ఈ ప్రకటన స్పష్టపరిచింది.

ఈ విషయం అంతటిలోను కార్మికుల మాట వచ్చిందొక్కమారే. రుమేనియా వ్యవసాయకదేశం. రైతును తృప్తిపరచడం ప్రప్రధానం. అంతవరకు పట్టణ కార్మికుడు తన సంగతి తాను చూడుకోవలసిందే - ఇదీ రుమేనియా కమ్యూనిస్టు నాయకుల దృక్పథం.

పెద్దపెద్ద జమీందార్ల ఆస్తిలో, తనకు 50 హెక్టార్లు పోను మిగతా దానిని బీద రైతులకు పంచుతారు. ఆ 50 హెక్టార్లను జమీందారు తన ఇష్టం వచ్చిన భూమిలో ఎందుకోవద్దు; కాని అదంతా ఒకేచోట ఉండాలి. ఒక జమీందారుకి ఎన్నెన్ని ప్రదేశాల్లో, ఎంతెంత భూమి ఉన్నా అదంతా ఒకే ఎస్టేటుగా పరిగణించబడుతుంది. ఇంచుమించు రుమేనియా అంతటా భూములు గల జమీందార్లెందరో ఉన్నారు.

ఈ విధంగా ప్రతివారి అవసరాలకు తగినట్లు భూమి పంపకం తలపెట్టింది రుమేనియాలో కమ్యూనిస్టు నాయకత్వాన ఏర్పడిన ప్రభుత్వం. కాని కొన్ని తరగతుల వారిని పూర్తిగా నిరాధారులను చేస్తూంది. వీరెవరు? (1) రుమేనియాలో ఉన్న జర్మన్ కుటుంబాలు. వీరందరూ హిట్లరుకి బంటులుగా పని చేశారు. (2) రుమేనియాను యుద్ధంలోకి దించిన ద్రోహులు. (3) జర్మన్ల పక్షంచేరి మిత్రమండలిపై కత్తిదూసినవారు. (4) ఎక్కడో ఆస్థానం ఏర్పరుచుకొని, తమ పొలాల మొహమెలా ఉంటుందో ఎరుగని జమీందార్లు. ఈమూడు తరగతుల ప్రజలకు ప్రభుత్వం సూదిమొనంత భూమినికూడ ఇవ్వదలచుకోలేదు. ఈమూడు తరగతుల్లో మూడో తరగతి బహుఅరుదు. ఎందువల్లనంటే రుమేనియా జమీందార్లు చాల వరకు తమ ఎస్టేట్లలోనివసించే రకమే.

ప్రతి జిల్లాలోను రైతుమహాసభలు రైతు కమిటీల నెన్నుకుంటాయి. పై చట్టాన్ని అమలుజరిపే అధికారం ఈ కమిటీలదే. ఈ కమిటీలు భూమిలేనివారి జాబితాను, భూస్వాముల జాబితాను తయారుచేస్తాయి. పంపిణీ పెట్టడానికి తమప్రాంతంలో ఎంత భూమి వుందీ లెక్కగడతాయి. చట్టప్రకారం పంపకాలు జరుపుతాయి. ఈ విషయంలో ఏమైనా తగాదాలువస్తే రైతుసంఘాల ప్రతినిధులు గల మరోకమిటీ పరిష్కరిస్తుంది.

ఈ భూములకు విలువకట్టే విషయంలో వాటి పంటనుబట్టి కడతారు. ఈ చట్టాన్ని బట్టి భూమిని పొందినవారు పదోవంతు ధర వస్తురూపంగాగాని, ధనరూపంగాగాని చెల్లిస్తారు. మిగతాది వాయిదాలనుబట్టి. అది వరకే కొంత భూమి ఉన్నవారికి పదేళ్ళు, ఏమీ భూమి లేనివారికి 20 ఏళ్ళు గడువుంటుంది. భూమిలేని రైతులు మొదటి వదో వంతునైనా మూడేళ్ళతరువాత చెల్లించవచ్చు. ఈవిధంగా భూమి పొందినవారు ముందుగా వ్యవసాయశాఖమంత్రి అనుమతిలేనిదే వాటిని తాకట్టు పెట్టడంగాని, కౌలుకు ఇవ్వడంగాని అమ్మడంగాని చేయరాదు.

('హిందుస్థాన్ టైమ్స్' నుండి)

ప్రజాసేవకులే దొంగమార్కెటును పట్టుకోగల్గుతారు

ఈ సంవత్సరం మార్కెట్టుకు సప్లయి అవుతున్న పలుగులు, పారలు, బండిపట్టాలను కంట్రోలు ధరలకు రైతుల కందజేయడానికి కృష్ణాజిల్లా రైతుసంఘం తీవ్రకృషి చేస్తోంది. బెజవాడకు సప్లయి అవుతున్న యినుమును రైతుల కందకుండా దొంగమార్కెటుకు దాట వెయ్యాలని వర్తకులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఈ దొంగనిల్వలను బయటికి తీయడానికి రైతుసంఘం, కమ్యూనిస్టులు నిఘావేసి ఉంచారు.

ఏప్రిల్ 19వ తేదీని మునగాల పరగణా రైతుసంఘ కార్యదర్శి పోటు సత్యనారాయణ పరగణా రైతులకుగాను వ్యవసాయ పనిముట్లు, కిటికీచువ్వ కొనేందుకు బెజవాడ మార్కెటు అంతా గాలించారు. ప్రతి కొట్టువారూ మా దగ్గర సరుకులేదంటే మాదగ్గర లేదన్నారు. చివరకు ఇనుప కొట్ల బజారులోవున్న చుండూరు వెంకట నాగభూషణం గారి కొట్లోవున్న గుమస్తా బొలిశెట్టి కుటుంబరావు దొంగమార్కెటు రేట్లకు కిటికీచువ్వ, నాగలికర్రు, పలుగులు సప్లయి చేస్తానన్నాడు. కిటికీచువ్వ మణుగు 1కి రు. 17-0-0 లు, నాగలి కర్రు మణుగు 1కి రు. 12-0-0, గడ్డపలుగు 1కి రు. 5-8-0 చొప్పున దొంగ మార్కెటు ధరలకు బేరం ఖాయపడింది. అయితే సరుకుమాత్రం ఆ వర్తకుడువున్న కొట్టులోలేదు. మాయాబజారులో నుండి సరుకు తెప్పిస్తానని వర్తకుడు చెప్పాడు. రైతువర్కరు జరిగిన విషయాన్నంతా జిల్లారైతు సంఘ ఆఫీసులో చెప్పాడు.

సాయంత్రం మార్కెటుకు వెళ్ళి రైతు వర్కరు బొలిశెట్టి కుటుంబరావుకు చుండూరు వెంకట నాగభూషణం కొట్టులో రు. 10/-ల నోటుయిచ్చి కిటికీ చువ్వ, నాగలి కర్రులు యిదివరకే ఖాయపడ్డ దొంగమార్కెటు ధరలకు కొన్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న రైతు వర్కర్లు, స్థానిక కమ్యూనిస్టులు యీ దొంగవ్యాపారి సరుకుతెమ్మని పంపిన మనుష్యులపై నిఘావేసి అతని రహస్యగోదామును కనిపెట్టారు. ఈ రహస్య గోదాను పప్పు బజారులోవున్న పండ్లకొట్టులోవుంది.

ఆ రాత్రి సత్యనారాయణ పురంలో గూడా రైతు వర్కరికి ఇంకొక వర్తకుడు కిటికీచువ్వ రు. 50 లకు సప్లయి చేశాడు.

21 వ తేదీన యినుము కొన్న రైతు వర్కరు జిల్లారైతు సంఘ సహాయంతో జరిగిన విషయాన్నంతా బెజవాడ సబ్‌కలెక్టరు గారికి రిపోర్టుచేశాడు. ఆ రోజుననే సబ్‌కలెక్టరు వుత్తర్వు ప్రకారం యిద్దరు డిప్యూటీ కమర్షియల్ టాక్సుఆఫీసర్లు రైతువర్కర్లతో మార్కెటుకు వెళ్ళి గోడౌనును పట్టుకున్నారు. వర్తకుడు లేని కారణంచే గోడౌనుకు సీలు వేసి మరునాడు వర్తకుని ఎదుట సీలు పగులగొట్టగా గోడౌనులో దాదాపు 8, 10 అడుగుల పొడవుగల 86 నాగలి కర్రులు, నాటుమేకులు, మరమేకులు, గొలుసులు, గొళ్ళెములు, గరిటెలు, అరఅంగుళం ఒక కిటకీ చువ్వ మొదలైనవి వున్నాయి. ఇదంతా గవర్నమెంటు అజమాయిషీలోకి తీసుకున్నారు.

ఇది జరిగిన అనంతరం 24 వ తేదీన జిల్లా రైతుసంఘ ఆఫీసు సెక్రటరీ కమర్షియల్ టాక్సు ఆఫీసరుగారి దగ్గరకు వెళ్ళి దొంగ మార్కెటు కష్టాలు, రైతులకు యినుము సప్లయి చేయుటలో రైతుసంఘం చేస్తున్న కృషినీ వివరించాడు.

ఆఫీసరు రైతుసేవకులు చేస్తున్న కృషిని ప్రశంసించి మాటూరి బాలకృష్ణయ్యగారికొట్లో 200 పలుగులు కంట్రోలు ధరకుకొని రైతులకు సప్లయి చేయడానికి ఆర్డరు వేశారు. ఆ 200 పలుగులను జిల్లా రైతుసంఘం రైతులకు పంచింది.

★

ఓవర్‌సీరు లంచగొండితనం

మెంటేపూడి భీమవరం తాలూకాలో ఒకగ్రామం. గ్రామానికి పడమరదిశగా వీరవాసరం రెండవనెంబరు కాలువవున్నది. గ్రామస్తుల, పశువుల ఉపయోగార్థం మంచినీళ్ళ చెరువొకటి కాలువకు పడమరలోనేఉన్నది. ఈగ్రామం తాలూకు 160 యకరాలు కాలువ క్రింద సాగౌతున్నది. మెంటేపూడికి దిగువన ఉన్న మచ్చపురి గ్రామరైతులు తమ భూములకు నీటిపారుదల సక్రమంగా లేనందున ఆందోళనచేస్తూ వచ్చారు.

లంచాలుతినడంలో ఆరితేరిన పెనుమంట్ర ఓవర్‌సీరు రు. 1100 లు లంచం పుచ్చుకుని మరీ నీటివంతు యిచ్చాడు ఆగ్రామరైతులకు.

13—4—45 న యీ ఓవర్‌సీరు మెంటేపూడి వచ్చాడు. గ్రామపెద్దలీ అవకాశం తీసుకొని ఓవర్‌సీరును కలుసుకున్నారు. తమ యిబ్బందులన్నీ చెప్పుకుని భూములకు నీరు సప్లయి చేయమని అడిగారు. ఓవర్‌సీరు నీరు యివ్వబడదని మొదట పెడసరంగా జవాబిచ్చాడు. మచ్చపురిగ్రామస్తులు డబ్బు ఖర్చుపెట్టుకొని నీరు సంపాదించుకున్నట్లు, తాముగూడా రు. 160 లు చెల్లించుకుంటే నీరు యివ్వబడుతుందని జంకూ గొంకూలేక చెప్పబెట్టాడు. రైతులు యెంత బ్రతిమాలుకున్నా, ససేమి వారిమొరాలకించలేదు. పైపెచ్చు మందిపడి తనను తృప్తిచేయకపోతే వారిపైన కేసులు బనాయిస్తానని బెదిరించి వెళ్ళిపోయాడు.

ప్రక్కనే ఉన్న ఓవర్‌సీరు గుమాస్తా రు 100 లకు వ్యవహారం పైసలుచేసుకోమని మధ్యవర్తిగా రైతులకు చెప్పనారంభించాడు. ధైర్యస్తుడైన ఒక రైతు లంచాలు, గింజలు యివ్వమనీ, తమ కార్యాన్ని తమ శక్తిద్వారా సాధించుకోగలమనీ నిర్భీతిగా సమాధానమిచ్చాడు.

ఓవర్‌సీరు తిరిగి సాయంత్రం తన సిబ్బందితో మచ్చపురి రైతులను వెంటబెట్టుకుని మెంటేపూడి కాలువ వంతెనవద్దకు వచ్చాడు. మెంటేపూడి కాలువపైనున్న కర్రవంతెనను మచ్చపురి రైతులచేత లాగివేయించి, గ్రామస్తుల కిబ్బంది కలిగించాలని ఓవర్‌సీర్ సంకల్పించాడు. మెంటేపూడి గ్రామవాసు లీ విషయం తెలిసికొని ఓవర్‌సీర్‌వద్దకు పరుగెత్తుకెళ్లారు. వంతెన తీసివేస్తే గ్రామస్తులకు, పశువులకు సంభవించే ఇక్కట్లు వర్ణించారు. ఓవర్‌సీర్ తన మూర్ఖపుపట్టు వదల్లేదు. మచ్చపురి గ్రామస్తులు కూడా వంతెన పీకివేయడాని కయిష్టత సూచించారు. పీకివేయకపోతే మొగలో కాలువతూము బిగిస్తానని ఓవర్‌సీరు బెదరించడంవల్ల, విధిలేక మచ్చపురి ప్రజలు వంతెన లాగివేశారు.

ఈ వంతెన పూడపీకడంవల్ల గ్రామస్తుల నిత్యజీవితం కష్టసాధ్యమయింది. చెరువునుండి మంచినీళ్ళు తెచ్చుకొనుటకు, వ్యవసాయ మరమ్మతులు చేసుకొనుటకు, ప్రయాణీకుల రహదారికి విపరీతమైన యిబ్బంది యేర్పడింది. ప్రభుత్వం వెంటనే కలుగజేసుకొని ఈ ఓవర్‌సీరు లంచగొండితనాన్ని, అక్రమాలను అరికట్టి ప్రజల హక్కులను కాపాడాలి.

ఇట్లు,
కొల్లా వెంకటరత్నం.

నాగేశ్వర్రాయ వర్ధంతిసభలు

—///—

"ఆంధ్రత్వం అంటే ఊహకుమాత్రమే అందేరోజుల్లో నాగేశ్వర్రావుగారు ముందుకు వచ్చి మనకు వ్యక్తిత్వం నిలుపుకొనే మార్గం చూపించార"ని చెప్పి 11-4-45 వ తేదీన బెజవాడలో జరిగిన కాశీనాధుని నాగేశ్వర్రావుగారి సప్తమ వర్ధంతి సభలో శ్రీ పాటిబండ్ల అప్పారావుగారు 'దేశోద్ధారకుని'కి జోహారులర్పించారు. నిద్రాణమైన ఆంధ్రజాతి కనులువిప్పుతున్న రోజుల్లో కాశీనాధుని నాగేశ్వర్రావు పంతులుగారురంగంలోకి వచ్చారు. ఆంధ్రుల్ని మేల్కొలిపి, ఆంధ్రోద్యమానికి బాటలువేసి, విజ్ఞానవికాసాలకు మార్గం చూపిన మహానుభావుల్లో ఒకరు పంతులుగారు. ఆ ఆంధ్రోద్యమం శాఖోపశాఖలుగ పెంపొంది, ఆంధ్రజాతి చైతన్యవంతమయిందీనాడు. నేటి ఆంధ్రదేశం నాగేశ్వర్రావుపంతులుగారికి కృతజ్ఞతాపూర్వక జోహారులర్పించింది. రాష్ట్ర మంతటా పంతులుగారి వర్ధంతిసభలు జరగడం ఇదే మొదటి సారేమో.

"ఆంధ్రపత్రిక అనేకన్ను మనకిచ్చి ప్రపంచాన్ని అవగాహన చేసుకోగల అవకాశాన్ని మొట్టమొదట ప్రసాదించిన పుణ్యమూర్తి" అని అప్పారావుగారు అంజలి లర్పించారు.

కష్టజీవుల కాప్తుడు

"నాగేశ్వర్రావుగారి దేశసేవకు మూలం వారి విశాల హృదయం. సామాన్య ప్రజల జీవితాన్ని, కష్టసుఖాలను సానుభూతితోఅర్థం చేసుకున్నవారు నాగేశ్వర్రావుగారు. ఆకష్టాల నివారణకే వారి ధనాన్ని, శక్తిని వినియోగించారు. ప్రజాసామాన్యం తన హక్కుల్ని సాధించుకోడానికి దినపత్రిక ఒక గొప్పసాధనం. అలాంటి సాధనాన్ని ఆంధ్రజాతికి మొట్టమొదట ప్రసాదించింది పంతులుగారు" అని కంభపాటి సత్యనారాయణగారు "విశ్వదాత"ను కొనియాడారు. మల్లాది చంద్రశేఖర రావుగారు, సభకధ్యక్షత వహించిన డాక్టరు ఘంటసాల సీతారామయ్యగారు నాగేశ్వర్రావు గారు తమ శక్తిని ప్రజాక్షేమంకోసం ఎలావినియోగించారో ఉదహరిస్తూ కొన్ని ఘటనలను వర్ణించారు.

"ఒక మహాదర్శానికి జీవితం అంకితం చేసినవారే ఆచంద్రార్కం నిలచిఉంటారు. ఆ జాబితాలోకి వస్తారు పంతులుగార"ని శ్రీ ఆచంట లక్ష్మీపతిగారు జోహారు లర్పించారు.

గుంటూరులో దేశోద్ధారకుని వర్ధంతిసభకు దేశభక్త కొండ వెంకటప్పయ్యగారు అధ్యక్షతవహించారు. నిరంతరం దేశసేవయందు, ఆంధ్రోద్యమంకోసం పంతులుగారు తనపవిత్ర జీవితాన్నెలా గడిపారో వెంకటప్పయ్యగారు వివరించారు. ఆంధ్రవాఙ్మయానికి కళలకూ నూతనోత్తేజాన్ని కలిగించిన 'కళాప్రపూర్ణ'డని సుప్రసిద్ధచారిత్రకపరిశోధకులు శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు వినుతించారు. శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్యగారు, శ్రీ జంధ్యాల పాపయ్యగారు శ్రీశివశంకరశాస్త్రిగారు పంతులుగారి వివిధగుణ గణాలను సంస్మరించారు.

నెల్లూరు, భీమవరం, వీరులపాడు, తిరువూరు, కాకినాడ, సికింద్రాబాదు మొదలయిన ప్రాంతాల్లో పంతులుగారి వర్ధంత్యుత్సవాలు జరిగాయి.

పంతులుగారు ఒక్క ఆంధ్రోద్యమానికే కాదు పట్టుగొమ్మ. దేశంలో ఆసేతుశీతనగం సాగుతూన్న భారత స్వాతంత్ర్యోద్యమానికి ఆయన గావించినసేవ అమూల్యం. ఆపవిత్ర స్వాతంత్ర్యసమరంలో కాకలుదీరిన యోధుడాయన. ఆంధ్రజాతీయోద్యమాన్ని, విశాలజాతీయోద్యమానికి చేదోడువాదోడుగానడుపకృషి చేసిన చిత్తశుద్ధిగల దేశభక్తుడని అన్ని సభల్లోను గణుతించారు.

వర్ధంతిసభలు జరిపి, తీర్మానాలు చేసినంతమాత్రాన మనపని తీరిపోలేదని ఉపన్యాసకు లందరూ గుర్తించారు. నాగేశ్వర్రావుగారు వెదజల్లిన భావాలు, రేకెత్తించిన జాతీయత ఎంతగా వికసించిందీ, వారు తలపెట్టిన ఈ సదుద్యమాలు ఏయేరీతుల వ్యాప్తిచెందిందీ, అంచనా వేసుకోవాలి. వాటిని ఇంకా విస్తరింపజేసి, జాతినిమరోస్థాయికి తీసుకుపోడానికి కార్యక్రమం వేసుకోవడమే వారిని తగువిధంగా సంస్మరించడ మవుతుందని పాటిబండ్ల అప్పారావు, కొండ వెంకటప్పయ్య, కొమందూరి శఠకోపాచారిగార్లు మొదలయిన ఉపన్యాసకులు హెచ్చరించారు. ముఖ్యంగా నాగేశ్వర్రావుగారి జీవితచరిత్రలేని కొరత వెంటనే తీర్చాలని, ఈ జీవితచరిత్రను పాఠశాలల్లో పాఠ్యగ్రంథంగాకూడా నిర్ణయించాలనీ కోరారు.

దక్షిణ విశాఖజిల్లా రైతు మహాసభ

కశింకోట

మే 5, 6 తేదీలలో

●

అధ్యక్షులు :
అనుమర్లపూడి సీతారామారావుగారు

ప్రారంభకులు :
డాక్టర్ పాలకోడేటి గురుమూర్తిగారు
(ఆంధ్ర మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు)

పతాకోత్సవం :
మానికొండ సూర్యావతిగారు
(రాష్ట్ర మహిళాసంఘ ఆర్గనైజర్)

డాక్టర్ అచ్చమాంబ, పుచ్చలపల్లి సుందరయ్య, నండూరు ప్రసాదరావుగారలు సభకు వస్తున్నారు.

నాటకాలు, బుర్రకథలు, సోవియట్, ఆరోగ్య, పశు, కరువు ప్రదర్శనములు ఉండును.

సత్తెనపల్లి తాలూకాలో

అధికోత్పత్తికై యిర్రిగేషన్ వసతులు కల్పించాలి

సత్తెనపల్లి తాలూకా ధాన్యం తరుగుపండే ప్రాంతం. తాలూకాలో అతివృష్టి, అనావృష్టి వల్ల పంటలు చాలినంత పండటంలేదు. తాలూకాలో 28 మైనరు యిర్రిగేషన్ చెరువులున్నాయి. మీటవేసి పళ్ళెంలాగా వున్నాయి. 1500 ఎకరాలు సాగవుతోందని ప్రభుత్వం అంచనా. కాని వెయ్యి ఎకరాలకంటే తరుగే. ఇదీ ప్రతిసంవత్సరం పండుతుందనే నమ్మకం లేకుండావుంది. ఏటేటా కూటిగింజలకు తెంపరలాడవలసివస్తున్నది. నీటివనరులు, వాగులు కాల్వలు విశేషంగా వున్నా, సాగుకుపకరించేటట్లు ప్రయత్నంలేదు. కృష్ణానది ప్రవహిస్తున్నా ఒక నీటిబొట్టుగూడా లభించటంలేదు. అందుచేతనే తాలూకాలో ఆహారసమస్య తీవ్రంగా ఎదుర్కోవలసి వస్తున్నది. ఈసమస్యపై కేంద్రీకరించి పనిచేయుటకే (క్రోసూరులో మార్చి 14వ తేదీ యిర్రిగేషన్ రైతు ప్రతినిధులసభ జరిగింది. పెద్దలతోగూడిన ప్రత్యేక యిర్రిగేషన్ సబ్ కమిటీని ఎన్నుకున్నారు. పల్లపుసాగు కవకాశమున్న యీ క్రిందివాటిని వివరిస్తున్నాము

ప్రాజెక్టులు

క్రోసూరు: ఇసుకవాగుకు అడ్డుకట్ట కడితే 120 ఎకరాలు భూమి సాగవుతుందని 1938 సంవత్సరం నుంచీ ఆందోళన జరుగుతోంది. 1940 సంవత్సరంలో యింజనీరు వచ్చారు. ఓవర్సీయరు లెవెల్సుఎత్తేరు. గేజ్ లెక్కలు తీశారు. ఒకరు 2400-0-0 లకు; మరొకరు 10 వేలకు ఎస్టిమేషనులు వేశారు. ఎకరానికి 30-0-0 చొప్పున రైతులే వసూలు చేసుకొని వున్నాం. రాయి తోలి సిద్ధంగా వుంచారు. ఆఫీసుచుట్టూ తిరుగుళ్ల ఖర్చులకు యిప్పటికి రు. 400-0-0లు ఖర్చు అయినవి. కాని ప్రభుత్వం యింతవరకు పర్మిషన్ యివ్వ నిరాకరించింది;

భృగుబండ: మొక్కపాడు వద్ద ఎద్దువాగుకు అనకట్టకడితే కందులవారిపాలెం 200, భృగుబండ 250-మొత్తం 500 యకరాల వరకు సాగౌతుందని అంచనా. సప్లయి ఛానల్ 1½ మైళ్ళుతీసి చెరువులోకి పెట్టాలి. కాల్వపోయే పొలాలవారికి నష్టపరిహారం కొద్దిగా యివ్వవలసివుంటుంది. ఇంజనీరువచ్చి చూచాడు.

కస్తల: ఇది కృష్ణపంపింగ్ స్కీము. వుద్దపాడువద్ద యింజన్ వేస్తే కస్తల పొలాలు 500, మునుగోడుని 400, మొత్తం 900 దాకా సాగౌతుంది. 1943 లో చీఫ్ యింజనీరు వచ్చారు. ప్రభుత్వం యీ స్కీముఅమలు జరిపితే రైతులే సగం వరకు పెట్టుకుంటామని వాగ్దానం చేస్తున్నారు.

కోటనెమలి పురి: పిల్లేరునుండి ప్రవహించే పాయకు 2 చోట్ల దాము కడితే 400 ఎకరాలు సాగౌతుంది. ఇందులో 200 ఎకరాలు కోట నెమలిపురి రైతులవి. మిగతాది ప్రత్యేకంగా 'మిలటరీ కాలనైజేషన్' క్రింద వినియోగించదలచినట్లు తెలుస్తున్నది. గేజ్ లెక్కలు, ఎస్టిమేట్లు వేయటం జరిగింది.

జటపల్లి ప్రాజెక్టు: కృష్ణానదికి పుల్లగూడెంపైగా రిజర్వాయరు కట్టాలి. ఇదిసత్తెనపల్లి తాలూకాకేగాక జిల్లాలో సగభాగానికి నీరు సప్లయిచేసి, 8 లక్షల ఎకరాలను సశ్యశ్యామలంగా చేస్తుంది. 1943 లో మద్రాసు నుండి సూపరెండెంటు యింజనీరు స్వయంగా వచ్చి చూచారు. దీనిని కనీసం యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమ స్కీములోనైనా ఉదహరించాలి.

చెరువులు

జలిజేపల్లి చెరువుకు, పుప్పలపాడు వద్ద ఎద్దువాగుకు అడ్డుకొట్టుటకు, సప్లయి ఛానల్ గూడా తీయుటకు రాళ్లు పాతారు. 4 సంవత్సరములనాడు జిల్లా కలెక్టరు 2,500-0-0 లు శాంక్షన్ చేశాడు. ఓవర్సీరువచ్చి భూములు సబ్ డివిజన్ చేశాడు. తర్వాత పి. డబ్లు. డి.కి పంపారట. ఎకరం సాధారణంగా 6-0-0 తరమైతే, శాంక్షన్ 7-12-0 గూడా తరం యిచ్చుటకు వ్రాయించి యిచ్చారు యగ్రిమెంట్సు. దీనివల్ల యిప్పుడు సాగౌతున్న 80 యకరాలు గాక 120 ఎకరాలు కొత్తసాగౌతుంది.

ఓర్వకల్లు:- చెరువుకు 4 గండ్లు పడినై. కళంగిపెంచి 8వ తూముకూడా పెడితేయింకా 80 ఎకరాలు అదనంగా సాగౌతుంది. ప్రభుత్వం దీని కంగీకరిస్తే ఎకరానికి 10-0-0 లు రైతులు యిచ్చుటకు అంగీకరించారు.

గణపవరం: వృధాగా పోతున్న యట్టిచెడ్డ నీరును చెరువులోకి రానిస్తే 30 ఎకరాలు సాగౌతుంది.

దొడ్లేరు: గద్దకుంటవాగుకు 2 వైపుల చెరువులోకి రెండుపాయలుగా దింపితే 50 ఎకరాలు అదనంగా సాగౌతుంది.

మాదల తూము చెడింది; 2 సార్లు నిండితేనేగాని పండుతుందనే నమ్మకంలేదు. కట్ట తక్కువగావుండి ఎప్పుడెప్పుడు గ్రామం మీద పడుతుందేమోనని గ్రామస్థుల భయం. పుష్పాగును పెట్టవచ్చు. కాని కట్టబాగా పెంచాలి. అదనంగా 30 ఎకరాలు సాగౌతుంది.

చిగురుపాడు: వేల్పూరు వాగునుంచి 2 మైళ్ళు సప్లయి ఛానలు త్రవ్వితే యింకా అదనంగా 100 ఎకరాలు సాగౌతుంది. అవసరమైన డబ్బు రైతులే పెట్టుకుంటారు.

తొండపి: సప్లయి కాలవ వుంది. కాని నీరు సరిగారాక హెచ్చు ఫలితం కలగటంలేదు. వెంటనే మరమ్మతులు చేయిస్తే నమ్మకంగా భూమి ఆయకట్టు అంతా సాగౌతుంది.

సత్తెనపల్లి, పెదకూరపాడు మొదలైన పెద్ద చెరువుల క్రింద సైతం యిదివరలో భూమి సాగౌతూవుంది. ఇప్పుడు నిరుపయోగమౌతున్నవి. విడిచి వేయబడ్డ (Abandoned Tanks) చెరువులను బాగుచేయించి పల్లపు సాగుకు అనువుగా చేయాలి.

కుంటలు

నార్నెపాడువద్ద రాయుడు వీరన్నకుంట, పణిదం రైల్వేస్టేషన్ మధ్యనున్న నర్సాయకుంటలకు తూములు కట్టుకొనుటకు పర్మిషన్ యిస్తే ఒక్కొక్కచోట 40 ఎకరాలు పల్లపు సాగౌతుంది.

అడవులవున్న కోట్నూరుకు దక్షిణంలో 'రెడ్డిచెరువు' క్రింద 200 ఎకరాలకు పైగా సుక్షేత్రంవంటి భూమి పల్లపు సాగౌతుంది.

చిట్యాల: దాపుగా వున్న వినాయకుడి చెరువు క్రింద 70 ఎకరాలు సాగు కవకాశముంది.

ప్రస్తుతం నిరుపయోగముగా వుండే యిలాంటి కుంటలనన్నిటిని బాగుచేయించాలి.

రైతు సోదరులకు హెచ్చరిక

స్వల్పవ్యయంతో అయ్యేపనులన్నీ తామే బాధ్యతతో సక్రమ నిర్వహణకు పూనుకోవాలి. రైతుల సంఘశక్తిద్వారానే పైకోర్కెలు సాధించుకోగలం.

అధికారులంతా పై ప్రాజెక్టుల నిర్మాణం, చెరువుల మరమ్మతులు చేయించుటకు శ్రద్ధ వహించి అధికాహారోత్పత్తికి తోడ్పడగోర్తాం. మరమ్మతులుగూడా రైతు సంఘాలకే యిచ్చేలాగు చూడాలి.

కర్నూలుజిల్లా ప్రాజెక్టు, రైతు, మహాసభలు

(8 వ పేజీ తరువాయి) నించారు. వ్యవసాయ ఆదాయపు బిల్లును బలపరచారు.

9 వేల మందితో మహాసభ

సాయంత్రము 3 గంటలకు పశుప్రదర్శనాలు జరిగాయి. 10 ఎడ్లజతలు - తాలూకాలో పేరుగన్నవి వచ్చాయి. ఆ ఎడ్ల జతలకు బహుమతులిచ్చారు. మొదటి బహుమానము దేంచుదర్ల రామకృష్ణయ్యగార్కి వచ్చింది.

రైతు మహాసభ

సాయంత్రము 4 గంటలకు మహాసభ ఆవరణ నిండిపోయింది. వాలంటీర్లు ప్రజలనుసర్దుతున్నారు. 10,000 మంది ప్రజలు వచ్చారు. వీరిలో 2000 స్త్రీలు, మహాసభప్రారంభము కాబోతున్నది. ఇదంతా చూచి ఓర్వలేక పోయిందా అన్నట్లు గాలిదుమారము, వర్షము ప్రారంభమయింది. వాలంటీర్లు ప్రజలలోనికివెళ్ళారు. ప్రజలనుసర్దుతున్నారు. వర్షము జోరుగా కురుస్తున్నా, ప్రజలెవ్వరూ యిండ్లకు వెళ్ళలేదు. పందిళ్ళలో సర్దుకున్నారు. శ్రీ స్వామిరెడ్డి (ఆహ్వానసంఘ అధ్యక్షులు) రైతు నాయకులను ప్రజలకెరుకపరచి వారికి పూలదండలు వేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు వర్షములోనే సభను ప్రారంభించారు. మైక్ ద్వారా ప్రజలందరు నిశ్శబ్దంగా వింటున్నారు. ఆంధ్రరైతాంగాన్ని ఎదుర్కొంటున్న సమస్యల వివరించారు. సర్కారు జిల్లాలలో ఏ విధంగా రైతుఉద్యమం అభివృద్ధి చెందిందో వివరించారు. రాయలసీమ ప్రజలు వారివలెనే యిప్పటిప్పుడు ముందుకు వచ్చుట తమకు ఉత్సాహమిస్తున్నదన్నారు. తమ పేరులకగదరలు, తమ ప్రత్తిధరలు, తమకు కావలసిన ఇనుము సప్లయికొరకు రైతులందరు ఐక్యం కావాలన్నారు. రైతుసేవద్వారా ఆంధ్రలో 11 జిల్లాలలో 1,70,000 రైతులు సంఘములో చేరారు. అట్టి బ్రహ్మాండమైన రైతు ఉద్యమము నిర్మించుచుండే కొందరు కాంగ్రెసువాదులు, రంగాయుతావారు దోటి రైతుసంఘంద్వారా రైతు ఉద్యమమును విచ్ఛిన్నము చేస్తున్నారు. వారికి కావలెనండుటా, కరతాళధ్వనులమధ్య తమ ఉపన్యాసము ముగించారు.

వర్షం కురుస్తున్నా

వర్షంకురుస్తునేవుంది. ప్రజలెవ్వరు వెళ్లటలేదు. సుందరయ్యగారు లేచారు. జై! జై!లు మిన్ను ముట్టాయి. వర్షంవచ్చినా మనం సభను సాగించితీరాం. ప్రజలందరు నిశ్శబ్దముగా ఉండాలన్నారు. ఆయన కోరికను విన్నదా అన్నట్లు వర్షము ఆగి పోయింది. భూమి తడిగా ఉన్నప్పటికి బయటలోను, పందిళ్ళలోను, ప్రజలు నిశ్శబ్దంగా కూర్చున్నారు. సుందరయ్యగారు రైతు సమస్యం గురించి 1½ గంట సేపు వుపన్యసించారు. రష్యాలో రైతు కూలీ రాజ్యము ఏ విధంగా స్థాపించబడింది, ప్రస్తుతము రైతుల కక్కడ ఏర్పడిన ఆనంద జీవితమును గురించి వివరించారు. అట్టి జీవితమును మనము నిర్మించుకోవాలి. దానికి మొట్టమొదట మన దేశస్వాతంత్ర్యమును సాధించాలి. జాతీయ-కాంగ్రెసు ముస్లింలీగు, కమ్యూనిస్టు పార్టీలు స్వాతంత్ర్యము కొరకు ఏవిధంగా కృషిచేస్తున్నదీ వివరించారు. ఈ స్వతంత్ర ఉద్యమమున కండగా రైతు ఉద్యమం ఏ విధంగా పెరుగుచున్నదో వివరించారు. అట్టి బ్రహ్మాండమైన రైతు ఉద్యమమును కాశేశ్వరరావు, రంగా వంటి కాంగ్రెసు పెద్దలు ఏ విధంగా విచ్ఛిన్నము చేస్తున్నారో వివరించారు. వారికి రావివ్వక బ్రహ్మాండమైన రైతు ఉద్యమమును నిర్మించుటకై రైతులు ముందుకు రావాలని కోరారు. బెలిగేట్లు సమావేశంలో అంగీకరించబడిన తీర్మానములను ప్రజలకు వివరిస్తూ వాటిని సాధించుటకు తీవ్రమైన ఆందోళన సాగించాలన్నారు.

తర్వాత కృష్ణా వైజ్ఞానికదళమువారు 'కష్టజీవి' బుర్రకథ రాత్రి 1 గంటలవరకు చెప్పారు. ప్రజలందరు ఉత్సాహముతో విన్నారు. రైతు సంఘాలకుజై! స్వతంత్రభారతకుజై! అనేనినాదాలతో సభ ముగిసింది. నాయకుల సందేశము విని తమసంఘాల బలపరుచుకోవాలనే పట్టుదలతో రైతులు యిండ్లకు వెళ్ళారు.

వాలంటీర్లకి అభివందనాలు

జిల్లాలో 9000 ప్రజలతో కూడుకున్న మహాసభ యిదివరకెన్నడూ జరిగివుండలేదు. సభకువచ్చిన కాంగ్రెసు నాయకులు, రైతు పెద్దలు సభ ఏర్పాట్లకు మెచ్చుకున్నారు. అందరూ వాలంటీర్లకృషికి సంతోషపడినారు. 19 వ తేదీ మధ్యాహ్నం నుండు పెందలో 1½ ఫర్లాంగు దూరమునుండి నీళ్లుమోస్తూవుంటే, వారి పట్టుదలచూచి ప్రజలుపొంగిపోయారు. సభను జరిపిన వాలంటీర్లు యింతకంటే బ్రహ్మాండమైన రైతు వుద్యమము నిర్మిస్తామనే శపథంతో ఎర్రజెండాకు మరునటిరోజు శాల్యూట్ చేసి వెళ్ళారు.

గమనించండి

ప్రజాశక్తి చందాయిగాని, ఏజెన్సీడిపాజిటుగాని పంపేవారు వ్యక్తుల పేర్లకు మనియార్డర్లు పంపకూడదు. "మేనేజరు, ప్రజాశక్తి" అనే అడ్రసుకే పంపాలి.

మేనేజరు
'ప్రజాశక్తి'

గుంటూరుజిల్లా రైతుమహాసభ వసూళ్ల వివరాలు

ద 18-4-45 ప్రజాశక్తిలో ప్రకటించిన మొత్తం రు. 10879 7 9

తెనాలి తాలూకా

తెనాలిటౌన్	1340	6	0
చినపులివర్రు	93	8	0
వల్లమూడి	34	4	0
జాగర్లమూడి	39	12	0
పెనమర్రు	29	0	0
కంచెర్లపాలెం	152	0	0
దుగ్గిరాల ఏరియా	167	0	0
తుములూరు	65	0	0
గోవాడ	39	0	0
అమృతలూరు	71	0	0
మూల్పూరు	25	0	0
అత్తోటపల్లె	19	0	0
యాదవపాలెం	6	8	0
నందివెలుగు	47	0	0
మంచికలపూడి	50	0	0
పేరుకలపూడి	30	0	0
రేవేంద్రపాడు	100	0	0
త్రాప	82	10	0
వెల్లబాడు	31	14	0
మొసలపాడు	38	0	0
అయితానగరప్పాలెం	3	0	0
పాంచాలవరం	23	0	0
మున్నంగి	27	8	0
చింతలపూడి	5	0	0
కటెవరం	20	10	0
వరహాపురం	19	0	0
దుండూరు	2	0	0
యలవర్రు	10	0	0
పెదపాలెం	140	4	0
చినపాలెం	73	12	0
ఈపూరు	57	0	0
అనంతవరం	5	8	0
చిలుమూరు	4	0	0
దావులూరు	200	0	0
క్రొత్త చిలుమూరు	4	2	0
శేకూరు	9	3	0
అవలవారిపాలెం	30	0	0
చిలుపూరు	105	0	0
చదలవాడ	30	0	0
కొల్లిపర	5	0	0
శృంగారపురం	106	0	0
వీర్లపాలెం	30	0	0
కూచిపూడి	16	6	0
కొల్లూరు	27	0	0
అంగలకుదురు	2	0	0

రేపల్లె తాలూకా

రేపల్లె	558	0	0
నల్లూరిపాలెం	55	0	0
తూర్పుపాలెం	120	0	0
పెల్లటూరు	54	12	0
పమిడిమర్రు	15	0	0
భట్టిప్రోలు	58	4	0
పెదపులివర్రు	42	0	0
ఓలేరు	96	0	0
గోరిగపూడి	67	0	0
దొబ్బరలంక	5	0	0
దేతపూడి	13	0	0
మైనేనివారిపాలెం	38	0	0
బెల్లంవారిపాలెం	12	0	0
సజ్జావారిపాలెం	0	8	0
పేటేరు	2	0	0
అనంతవరం	39	0	0
పల్లెకోన	17	0	0
ఇసుకపల్లి	6	0	0
రావోలు	7	0	0
పొన్నపల్లి	4	4	0
చెరుక్కుపల్లి	6	0	0
కరిపూడి	8	4	0
ఆరేపల్లి	17	4	0
గూడవల్లి	71	5	0
బలవరం	9	0	0
దూళిపూడి	260	0	0
అక్కివారిపాలెం	14	4	0
కూరేటిపాలెం	2	8	0
పిట్టుపాలెం	1	0	0
పాగోలుపాలెం	0	8	0
అళ్ళవారి పాలెం	2	0	0
రాచూరు	32	0	0
సూరేపల్లి	5	0	0
కోనేటిపురం	3	8	0
అళ్ళమూడి	5	0	0
కారుమూరు	5	0	0

బాపట్ల తాలూకా

కొండపాటూరు	45	0	0
బంగారురెడ్డిపాలెం	9	0	0
తెలగాయిపాలెం	20	0	0
పొన్నూరు	15	0	0
నిడుబ్రోలు	15	4	0
వల్లూరు	9	0	0
నరాయిపాలెం	200	0	0
అప్పాపురం	30	0	0
రేటూరు	21	0	0
బాపట్ల	50	4	0
నందాయిపాలెం	8	0	0
మున్నంవారిపాలెం	5	0	0
గోళ్ళమూడిపాడు	10	0	0
చినగంజాం ఏరియా	35	0	0
మామిళ్ళపల్లి	38	0	0
క్రొత్త నందాయిపాలెం	20	0	0
ఉప్పరపాలెం	15	0	0
మన్నవ	11	0	0
కొండపాటూరు	10	0	0
అన్నంభొట్లవారిపాలెం	51	4	0
బోడవాడ	41	0	0
నాగులపాలెం	64	0	0
పరుచూరు	26	0	0
చినలింగాయపాలెం	8	8	0
కొండబాలవారిపాలెం	17	8	0
పాపిరెడ్డిపాలెం	5	9	0
ఏట్రువారిపాలెం	15	0	0
పూండ్ల	8	4	0
బోడిపాలెం	25	4	0
కోరివానిపాలెం	10	0	0
జంధ్లవారిపాలెం	12	4	0
కామర్నేనివారిపాలెం	108	0	0
చింతలమూలపాలెం	9	0	0
వేటపాలెం	70	0	0
పుసులూరు	45	0	0
పమిడివారిపాలెం	18	0	0
గరికపాడు	11	4	0
దల్లూకానుదివారి పాలెం	30	0	0
పాలపర్రు	116	0	0
నాగులపాడు	37	0	0
తన్నీరువారి పాలెం	17	0	0

గుంటూరు తాలూకా

కృష్ణాయపాలెం	40	0	0
నంబూరు	118	0	0
వెలగపూడి	50	0	0
పెద్దముద్దూరు	65	0	0
చలపాడు	5	0	0
తుళ్లూరు	117	12	0
గుంటూరు టౌన్	106	0	0
పెదవడ్లపూడి	182	4	0
గుండిమెడ	50	8	0
చినవడ్లపూడి	41	8	0
మాతక్కి	5	0	0
మల్లెంపూడి	28	0	9
గుజ్జనగూళ్ల	87	12	0
అంకిరెడ్డిపాలెం	16	0	0
లింగాయపాలెం	12	8	0
నల్లబాడు	11	0	0
పొన్నెకల్లు	128	6	0
దామరపల్లి	30	4	0
గొర్లవారిపాలెం	48	0	0
పణిదరం	5	0	0
బండారుపల్లి	46	0	0
మాదిపాడు	7	0	0
రావెల	18	8	0
బేజాత్పురం	2	8	0
ముక్కామల	21	4	0
పాలపాడు	22	8	0
గుడిపూడి	25	8	0
పెదపరిమి	107	8	0
అర్ధరోడ్	2	0	0
ఎర్రపాలెం	5	0	0
నీరుకొండ	1	0	0
కొరిటెపాడు	75	0	0
కంతేరు	76	4	0
మోతడక	8	0	0
తాడికొండ	49	8	0
హరిశ్చంద్రపురం	12	0	0
దొండపాడు	33	0	0
గోళ్ళమూడి	4	0	0
వేమల్లె	8	0	0
గోరిజవోలు గుంటపాలెం	36	0	0
మంగళగిరి	4	0	0

సత్తెనపల్లి తాలూకా

కోనూరు	24	0	0
క్రోసూరు	34	0	0
పెదపాలెం	40	0	0
గ్రంధసిరి	15	0	0
వేల్పూరు	14	0	0
ఊటుకూరు	1	0	0
దాశేమర్రు	29	0	0
రెంటపాళ్ళ	26	0	0
అబ్బూరు	63	0	0
తురకపాలెం	15	0	0
మేడికొండూరు	60	0	0
అనుపాలెం	10	0	0
పణిదం	146	8	0
పెదకూరపాడు	15	2	6
దొడ్లేరు	30	0	0
వరపకాళ్లూరు	140	0	0
మాదల	52	0	0
అత్తలూరు	43	0	0
అబ్బరాజు పాలెం	12	0	0
నార్నెపాడు	31	[illegible]	[illegible]
దీపాల దిన్నెపాలెం	15	[illegible]	0
కట్టమూరు	81	0	0
రుద్రవరం	7	0	0
తక్కెళ్ళపాడు తాబ్బూరు	17	0	0
తక్కెళ్ళపాడు	40	8	0
రేపూడి	44	0	0
ఫిరంగిపురం	157	0	0
మెరికపూడి	43	0	0
పారుపల్లి	5	0	0
నందిగాం	74	10	0
ఇరుకుపాలెం	65	0	0
పీసపాడు	11	0	0
విప్పర్ల	10	0	0
కలకజాలపల్లి	97	0	0
భట్టుపాలెం	5	0	0
పాకాలపాడు	20	0	0
అందుకూరు	14	12	0
అచ్చంపేట	25	0	0
చిగురుపాడు	5	0	0
కూనూరు	30	0	0
చెరువుకొమ్ముపాలెం	15	0	0
కొడవటికల్లు	25	0	0
హుస్సేన్ నగరం	25	0	0

నర్సరావుపేట తాలూకా

రాజాపేట	3	0	0
చిలకలూరిపేట	48	8	0
గోపాలంవారిపాలెం	1	0	0
వేలూరు	116	0	0
తాతపూడి	6	8	0
అనంతవరం	55	0	0
ఎడ్లపాడు	41	0	0
దిందెనపాడు	16	0	0
ఎద్దనపూడి	2	0	0
మురికిపూడి	2	0	0
జాలాది	20	0	0
పోతవరం	2	0	0
ఉప్పలపాడు	40	0	0
గణపవరం	6	0	0
నర్సరావుపేట	20	0	0
పసమర్రు	20	0	0

ఒంగోలు తాలూకా

కొత్తపట్నం	10	0	0
అల్లూరు	24	0	0
వజ్జిరెడ్డిపాలెం	22	2	0
కొణిజేడు	57	0	0
భీమవరం	40	0	0
మాచవరం	40	0	0
కారుమంచి	35	0	0
కొండపి (నె. జిల్లా)	10	0	0

పల్నాడు తాలూకా

పిడుగురాళ్ళ	42	2	0
మాదినపాడు	20	0	0
పొందుగల	6	8	0
వాడపల్లి	6	0	0
జూలకల్లు	30	0	0
తాళ్ళపల్లి	3	0	0
ముద్దారెడ్డిపాలెం	1	0	0
గురజాల	11	8	0
మాదర్ల	12	4	0
రామాపురం	10	0	0
ట్రెయిన్‌లో గురివాడ వలంటీర్లు	1	6	0
,, పెదకూరపాడు బాలసంఘం	7	10	0
తెనాలి స్టేషన్‌లో పోర్టర్లు	2	0	0
మైనూరి రామారావు	10	0	0

మొత్తం రు. 21391 0 9

సంఘశక్తిద్వారానే కార్మికులు విజయం పొందగలరు

— పోలేపెద్ది నరసింహమూర్తి

బెంగుళూరు, బెజవాడ, హుబ్లి, రాయచూర్, మద్రాసు ప్రాంతాలకుపోవు రైళ్ళ రాకపోకల కన్నిటికి గుంటకల్ ముఖ్యకేంద్రం. ఇన్ని రైల్వేలకు ఆయువుపట్టుగా ఉంటూంది యీ కేంద్రం. కాని ఈప్రాంతం కరువు ప్రదేశం. అందువల్ల దీనిని కాపాడవలసిన వేలకొలది రైల్వేకార్మికులు అర్ధాకలితో పనిచేయవలసివస్తూంది. ధరలు విపరీతంగా పెరిగిపోయి వస్తువులు కొరతగా ఉంటున్న ప్రస్తుతపరిస్థితుల్లో యీ కార్మికులు మరింత బాధకు గురికావలసి వచ్చింది. పైగా కరువుభత్యాన్ని మంజూరుచేసే విషయంలో రైల్వేబోర్డు 'ఎ' 'బి' 'సి' జోన్లపద్ధతుల సమయజరిపింది. గుంటకల్ రైల్వే జిల్లా నంతటిని 'సి' జోనుగా ప్రకటించి, అధికారులు స్వల్పకరువుభత్యాన్ని యిస్తున్నారు. రైల్వేబోర్డు ఆయా ప్రదేశాల జనాభాసంఖ్యను బట్టి జోన్లను నిర్ణయించిందికాని కరువు బాధను ప్రధానంగా తీసుకోలేదు. అలా తీసుకుంటే జోన్లయొక్క అవసరం లేనేలేదు. స్వల్పజీతాలు, స్వల్ప కరువుభత్యం వలన, యీ కార్మికులు అనేక యిడుములకులోనగుచున్నారు.

చౌకడిపోలలో వస్తువులను సప్లయి చేసే విషయంలో వుంటున్న ఆటంకాలను పోగొట్టుటకుకూడా గుంటకల్ బ్రాంచి కృషి చేస్తున్నది. చౌకడిపోలు బాగుగా పనిచేయుటకు తగిన సలహాలిచ్చి, సహాయ పడుటకు సలహా సంఘాలు ఏర్పడినవి. ఈరెండు సమస్యలపైన అనేకమహాజర్లు పెట్టింది. ఆఫీసర్లవద్దకు డెప్యూటేషన్లు తీసుకొని వెళ్లారు. ఫుడ్ కంట్రోలరు(ఆహారపదార్థాలపై అజమాయిషీగల వుద్యోగి)గుంటకల్‌కు వచ్చినపుడు వారివద్దకు పనివారందరుడెప్యూటేషన్ వెళ్లారు. ఎట్టకేలకు రైల్వేఅధికారులచేత ద్రోణాచలం, బళ్లారి మొదలగు ప్రదేశాలలో చౌకడిపోలను తెరిపించగలిగారు. కాని గుంటకల్‌ను 'సి' జోనుగా మాత్రమే పరిగణించుతూ తక్కువ కరువుభత్యం ముట్టచెప్పుతున్నారు.

చౌకడిపోలను యెక్కువచేయించగలిగారు

గుంటకల్ సెక్షన్ (రైల్వేజిల్లా) కంతకూ గుంటకల్‌లో మాత్రమే చౌకడిపో వుండేది. ఇందువలన మిగిలిన పట్టణాలలో నివసించు రైల్వేకార్మికులు యిబ్బందులు పడవలసి వచ్చింది. చౌకడిపోలు అధికం చేయవలెనని గుంటకల్ బ్రాంచి తీవ్రమైన ఆందోళనచేయసాగింది. గుంటకల్‌ఏరియాను 'సి'జోనుగా పరిగణించి, తక్కువ కరువుభత్యం కార్మికులకు యివ్వటం అతిదారుణమని యీబ్రాంచి అనేక తడవలు ఎలుగెత్తి చాటింది.

గుంటకల్‌లో చౌకడిపో సలహాసంఘం ప్రతినెల సమావేశమవుతూ ఆహారసమస్యకు సంబంధించిన విషయాలను తీసుకొని పని చేసేలా చూస్తూంది. స్త్రీలుకూడా సరుకులు తీసుకొనుటకు డిపోలకు వస్తూవుంటారు.వీరికి ప్రత్యేకఏర్పాట్లు జరిగాయి.పనివారలకుయెండ తగలకుండా ఉండుటకు వసారాలు నిర్మించబడినాయి. రెండవ చవుకడిపోలో అధికార్లు హెడ్‌స్టాఫ్‌ను నియమించునటుల చేసింది. మంచిరకం బియ్యం తదితర వస్తువులు చవుక డిపోల్లోకి వచ్చినప్పుడు చిన్న జీతాలవారికి చెందకన్ని పడేసి, మంచిరకం వస్తువులను "గౌరవప్రదమైన" వుద్యోగస్తులకు యివ్వటం జరుగుతుండేది. ఇప్పుడు వున్నంతలో మంచిరకం సరుకును విచక్షణ లేకుండా అందరికీ సమానంగాపంచి, మిగతా రేషన్లు పూర్తిచేయుటకు, మిగతా సరుకును యివ్వవలసినదని బ్రాంచి సూచించింది. ఈ సూచన అంగీకరించబడింది. చవుకడిపోలలో కట్టెపుల్లలను పగలకొట్టి అమ్మునటుల చేయగల్గింది. బియ్యం, పప్పు మొదలగు సరుకులను శుభ్రంచేసి సప్లయిచేయాలని బ్రాంచి ఆందోళన చేసింది. అధికారులు దీనిని అంగీకరించి యీవిధంగానే సప్లయి చేస్తున్నారు.

ఎక్కువ కట్టెల సప్లయి

కట్టెల సప్లయివిషయంలో తీవ్ర ఆందోళన చేయవలసి వచ్చింది. నెలకు ఒకగుండు కట్టెలుమాత్రమే ప్రతి ఒక్క వర్కరుకు సప్లయి చేస్తున్నారు. ఇది యేమాత్రం సరిపోదు. ఈ సమస్యమీద గుంటకల్ బ్రాంచి నవంబరు నెలనుంచి ఆందోళనసాగిస్తున్నది. రేషన్‌కార్డులో వుదహరించిన రేషన్‌ప్రకారం కట్టెలను సప్లయి చేయవలసినదని ఒత్తిడి చేస్తున్నది. (రేషన్‌కార్డులో వుదహరించబడిన రేషన్ ప్రకారం పనివానియొక్క కుటుంబంలోని ఒక్కొక్క మనిషికి నెలకు మూన్నొతికగుండు చొప్పున సప్లయిచేయాలి) ప్రతినెల సమావేశమగు చవుకడిపో సలహాసంఘంయొక్క మీటింగులలో యూనియన్ ప్రతినిధులు తీర్మానములను ప్రవేశపెడుతున్నారు, చవుకడిపోలన్నిటిమీదఅధికారిఅయిన ఫుడ్‌కంట్రోలర్‌కు యెన్నో టెలిగ్రాములను పంపించారు. జిల్లాలోకోఅధికారివద్దకు, జిల్లా ట్రాఫిక్ అధికారివద్దకు పనివారందరు డెప్యుటేషన్లను తీసుకొనిపోయి కట్టెల రేషన్ హెచ్చుచేయమని కోరినారు. జిల్లా ట్రాఫిక్ అధికారి, సలహాసంఘముద్వారా కాకుండా తనతో సూటిగా యీ సమస్యనుగూర్చి చెప్పినందుకు తప్పు ఆరోపించారు. తన వద్దకు వచ్చినవారినుంచి క్షమాపణ పత్రాలు తీసుకొనవలెనని తన క్రింది అధికారిని శాసించాడు. అతగాడు సలహాకమిటీ సమావేశంలో యీ విషయం చర్చకు తెచ్చారు. ఈ సలహా సంఘంలోవున్న సభ్యులందరు క్షమాపణ యివ్వనవసరం లేదని ఏకగ్రీవంగా వాదించారు. ఈ అధికారి లోకమునుడు కొనవలసివచ్చింది. తన ప్రతిపాదనను ఉపసంహరించుకొనవలసి వచ్చింది.

ఈ ఆందోళన ఫలితంగా 1 గుండునుంచి 1½ గుండుకు కట్టెలరేషను పెంచారు. వెంటవెంటనే కట్టెలసప్లయి జరుగుతున్నది.

దొంగమార్కెటు కేసు

చౌకడిపో సప్లయికిగాను కట్టెలస్టాకులు కొత్తవి వచ్చినపుడు గూడ్సు షెడ్డువద్ద వాటిని కుప్పలువేయుటం, ఆ తరువాత బాడిగబండ్ల సహాయంతో వాటిని చౌకడిపోవద్దకు తెప్పించుకోటం జరుగుతున్నది. చౌకడిపోకు తీసుకుపోయే లోపల చిన్న దొంగలు, కాస్తకాస్త పెద్దదొంగలు బండ్లకు బండ్లు యిండ్లకుచేరేసుకోటం జరుగుతున్నది. ఒక వాచ్ అండ్ వార్డు యిన్‌స్పెక్టరు కట్టెలను బండినిండ వేసుకొని కోలిందుకుపోతుండే. 'సూరి' అనే అతను, (యూనియన్‌లో చురుకుగాపనిచేయు సభ్యుడు) మరికొందరు వర్కర్లు కలిసి ఆ బండిని పట్టుకున్నారు. కట్టెలనన్నిటినితిరిగి గూడ్సుషెడ్డువద్దకు తెప్పించారు. ఆ యిన్‌స్పెక్టరు యిలాంటి పనులు యిక చేయననివాగ్దానమిచ్చాడు. ఇలాంటి దొంగతనాలు కూడా పనివారికి రావలసినరేషన్ తగ్గిపోవుటకు సహాయపడేవి కాబట్టి, యీ విధంగా బ్రాంచి యూనియన్ దొంగతనాలు జరగకుండా చూస్తున్నది.

ఇప్పుడే వెలువడిన ప్రచురణలు

స్వాతంత్ర్య పోరాటంలో అరుకోట్ల పిమ్మజాతుల స్థానం : బి. టి. రణదివె	0—2 0
రైతుగీతాలు	0—3—0
స్త్రీలపాటలు	0—3—0
అంటువ్యాధుల నివారణ	0—6—0
తుంగభద్ర ప్రాజెక్టు (రెండవ ముద్రణ)	0—2—0

త్వరలో

ప్రసూతి - శిశుపోషణ (రెండవ ముద్రణ)	1—8—0
సోవియట్ రైతు (రెండవ ముద్రణ)	0—4—0

ప్రజాశక్తికార్యాలయం, బెజవాడ

నూతన సంవత్సరానికి సెంట్రల్ కిసాన్ కౌన్సిలు సభ్యులు

అధ్యక్షుడు : కామ్రేడ్ ముజఫర్ అహమ్మద్
ఉపాధ్యక్షుడు : ,, తేజసింగ్ స్వతంత్ర
ప్రధానకార్యదర్శి: ,, బంకిం ముఖర్జీ
సహాయ కార్యదర్శులు :
కామ్రేడ్ అబ్దుల్ రసూల్
,, నంబూద్రిపాద్
,, పుచ్చలపల్లి సుందరయ్య
,, డాక్టర్ భాన్‌సింగ్
కోశాధికారి : యస్. వి. పెరులేకర్
సభ్యులు : జ్యోతిర్మయినంది అస్సాం
విష్ణుబోరా ,,
మన్సూర్ హబీబ్ బెంగాలు
భవానీసేన్ ,,
నండూరు ప్రసాదరావు, ఆంధ్ర

సభ్యులు : కడియాల గోపాలరావు, ఆంధ్ర
సాధుచరణమహంతి - ఒరిస్సా
బి. శ్రీనివాసరావు - తమిళనాడు
కేరళీయన్ కేరళ
జయంతిపరేక్ గుజరాత్
యం. బుఖారీ సింధు
జగజిత్‌సింగ్ పంజాబు
రమేశవర్మ యు. పి.
జడ్. ఎ. అహమ్మద్ ,,
యం. బి. దేశపాండే సి. పి.

బీహారు రాష్ట్రంనుంచి ఒక ఉపాధ్యక్షునీ, సెంట్రల్ కౌన్సిలులోకి ఒక సభ్యునీ కో-ఆప్టు చేసుకోటానికి సెంట్రల్ కిసాన్‌కౌన్సిలు అధికారమిచ్చారు.

పోలీసుల దురంతం

విశాఖపట్టణానికి రమారమి 3 మైళ్ళ దూరంలో బర్మా కాందాశీకుల కాంపువుంది. అది ట్రంకురోడ్డుమీద వున్నది. ఇక్కడ పోలీసు అవుట్‌పోస్టు కలదు.

ఇచ్చటిపోలీసులు దారినిపోయే బండ్లవారిని బెదరించి, లంచాలు గుంజుకోవడం పరిపాటయింది. ఒకరోజున కొన్ని బళ్ళువస్తుండగా వాటినిఅడ్డగించి బళ్లవాళ్లనుకొట్టారు. లంచాలు యిమ్మన్నారు. ఇందులో కొంతమందిప్రక్కనున్న మల్కాపురం గ్రామమండలికి వచ్చి వారితో చెప్పారు. సభ్యులు కొంతమందివెళ్లేటప్పటికి పోలీసులు బళ్ళవారివద్దనుండి డబ్బు తీసుకోడం చూశారు. తరువాత బండ్లవారు పై అధికారులకు ఈ అన్యాయాన్ని గురించి వ్రాశారు. అపిటీషనువ్రాసినదీ, అందులోబండ్లవారి తరఫున సాక్ష్యమున్నదీకూడా గ్రామమండలిసభ్యులే. ఈసంగతితెలిసి పోలీసులుగ్రామమండలి సభ్యులను బండ్లవారికి వ్యతిరేకంగా సాక్ష్యమివ్వమని బ్రతిమాలారు. వారు నిరాకరించారు. ఇది కక్షగా పెట్టుకుని పోలీసులు గ్రామమండలి సభ్యుల కొంతమందిమీద న్యూసెన్సు కేసులు, ట్రాఫిక్ కేసులు పెడుతున్నారు. ఈ విషయం జిల్లాకలెక్టరుకు, జిల్లా సూపరెండెంటుకు తెలియజేశారు.

లంచాలు తీసుకున్న పోలీసులపై అధికారులు తగినచర్యతీసుకోవాలి. గ్రామమండలి సభ్యులపైనున్న కేసులను రద్దుచేయాలి.

అరెస్టు - విడుదల

పిఠాపురం తాలూకా, మల్లాం గ్రామంలో "వైజ్ఞానిక ప్రదర్శనాలలో "అల్లూరి" వేషం వేయుటవల్ల అరెస్టు చేయబడిన కామ్రేడ్ చక్రధరుడు, బి. వెంకటస్వామిగార్లకు పెద్దాపురం, ఫస్టుక్లాస్ మేజిస్ట్రేటు 10 నెలలు కఠిన శిక్ష విధించారు. అప్పీలులో శిక్ష రద్దుచేయబడెను. అప్రూవరుగా సాక్ష్యమిచ్చిన వెంకటేశ్వర్లు అనే అతనికి రెండు నెలలు శిక్ష విధించబడింది.

సవరణలు

క్రిందటి సంచికలో కొన్ని అచ్చుతప్పులు దొర్లాయి : (1) 6 పేజీ రెండవకాలంలో "సగ్రూ సామరస్య సంఘంవారి సూచనలు సమంజసంగా ఉన్నా"యని గుంటూరుజిల్లా రైతుమహాసభ తీర్మానించినట్లుంది. "సమంజసం" అనుమాటకు బదులు "అసమంజసం" అనివుండాలి. (2) 7 వ పేజీ రెండవకాలంలో "రైతుసంఘం స్వతంత్రవర్గ సంస్థగా ఉండవవసరంలేదు. రైతులకు ప్రత్యేకంగా జెండా వుండనవసరంలేదు ప్రతిరైతుసంఘసభ్యుడు కాంగ్రెసులో సభ్యుడై వుండాలి." అని కడియాల గోపాలరావుగారు తమ అధ్యక్షోపన్యాసంలో చెప్పినట్టు పడింది. ఆ పేరా చివర "అంటూ రైతుసంఘ వ్యతిరేకులు ప్రచారం చేస్తున్నారు" అనేమాటలు పైవాక్యాలకుచేర్చుకొని చదువుకోవాలి.

అబద్ధాలకు పుట్టినిల్లు

(2వ పేజీ తరువాయి)పోరాడేముందు కమ్యూనిస్టులతో పోరాడాలని జనాన్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నించారు. తరువాత, ఇంత జనం మహాసభకు వచ్చినందుకు సంతోషం వెల్లడించి కూర్చున్నారు.

తరువాత అయ్యదేవరవారు వైజ్ఞానిక సభకు ప్రారంభోపన్యాసం చేస్తూ, బుర్ర కథలు, హరికథలు, కమ్యూనిస్టుల సొత్తని విచారించారు. బెజవాడలో వారు గెరిల్లా వార్‌ఫేర్ నేర్పారట! కత్తులు, తుపాకులులేవు, అదేమి యుద్ధమో అని ఆశ్చర్యం వెల్లడించారు. బెజవాడ మాస్కోగాను, కాటూరు లెనిన్‌గ్రాడుగాను, అయిపోయాయని గుండెదడ వెల్లడించారు, ఇంక, దేవుని అవతారం గాంధీ, దేవునికీ-గాంధీకి వ్యతిరేకులు కమ్యూనిస్టులు ! అంటూ ఏమోమో చాలాచెప్పారు. ఈయననోరు అబద్ధాలకు పుట్టినిల్లని అందరికీ తెలుసు. వీరిమాటలు అన్నీవ్రాసి విమర్శించాలంటే, స్థలం చాలదు. క్లుప్తంగా ఉదహరించుతాము.

తాము జైళ్లలో వుండగా కమ్యూనిస్టులు బలపడ్డారట. రష్యాలో స్త్రీలు అవినీతిగా వుంటారట. "మీకు గాంధీ కావాలా, స్టాలిన్ కావాలా? రంగా కావాలా, సుందరయ్య కావాలా?" అని జనాన్నిప్రశ్నించారు. కాని జవాబు రాలేదు.

తరువాత గొల్లపూడి శీతారామశాస్త్రిగారు గాంధీజాన్ని గురించి ఉపన్యసించారు. దీనిలో దూషణలేమీ లేవు.

చంద్రమౌళిగారు వైజ్ఞానికసభకుఅధ్యక్షోపన్యాసం యిచ్చారు. దీనిలో విజ్ఞానం, కళలు, మొదలైనవాటికి సంబంధించిన విషయం ఏమీ లేదు. కమ్యూనిస్టు పార్టీపైన, రష్యాపైన దూషణమాత్రం వుంది. కాంగ్రెసును నాశనం చేయడమే కమ్యూనిస్టుల ఆశయమట. ఆంగ్లేయ దాస్యంపోయి రష్యన్ బానిసత్వం కావాలంటున్నారట. "బ్రిటీషు ప్రభుత్వం కన్న, ఇతరపార్టీలకన్న, దేశాన్ని అధోగతికి తీసుకుపోతున్నారు కమ్యూనిస్టులు" అన్నారు.

ప్రస్తుతమున్నకరువును వినియోగించుకొని, హెచ్చులాభాలకు దొంగవ్యాపారం సాగించే వీరికి కమ్యూనిస్టులు యీలా కనిపించడంలో ఆశ్చర్యం సుతరాంలేదు, ఆత్మగౌరవంగల వ్యక్తి ఎవ్వడూ కమ్యూనిస్టుగా వుండుటకు వీలులేదన్నారు. రష్యాకు అమ్ముడుపోవాలనుకొంటే, వేషాలువేసుకు తిరగాలంటే, కమ్యూనిస్టుగా చేరతాడు అని ముగించారు.

తరువాత, ఖద్దరులో క్రీస్తుయుకలిపి వేలు గడించిన ఇస్మాయిల్ సాహెబుగారు ఉపన్యసించారు. ముస్లింలకు పాకిస్థాన్, హరిజనులకు ప్రత్యేకనియోజకవర్గాలుపనికిరావన్నారు.

జగన్మోహనరావు, యింకొకరు సభలో మాట్లాడారు.

జమీందారులపైన, ధనికరైతులపైన ప్రభుత్వం వేయనున్న వ్యవసాయ ఆదాయపు పన్నును తీర్మానాలలో నిరసించారు. ఆస్తి పురిశీలను రద్దుచేయాలని తీర్మానించారు.

అంతటితో సభ ముగిసింది. ఉపన్యాసాలలో తిట్లుతప్ప, ఉత్సాహమిచ్చే విషయాలు లేకపోవుటచే, జనం పలచబడ్డారు. అప్పటికి 2 వేలుకూడా లేరు. తరువాత వైజ్ఞానిక కార్యక్రమం ప్రారంభించారు. "కష్టజీవి" బుర్రకథ చెబుతూంటే, దానిలో కమ్యూనిస్టులపై తిట్లులేవని వారిని కిందికి దింపేసారు! "నమ్మబోకురా జోషి ముఠా" అంటూ ఒకపాట పాడారు. రాత్రి 1½ గంటలకు యిది ముగిసింది.

కుట్ర

ఇలా గోవాడసభ సమాప్తమయింది. నాయకుల ఉపన్యాసాలు ప్రజలకు ఉత్సాహం కలిగించలేదు. ప్రస్తుతం ప్రజలకున్నయిబ్బందులను తొలగించడానికి మార్గం చూపలేదు. స్వాతంత్ర్యవాంఛను సాధించడానికి కార్యక్రమం యివ్వలేదు.

నాయకులంతా ఎంత కృషిచేసినా, గోవాడ సభను తెనాలి సభతో పోల్చితే దివిటీముందు దీపం. ఇది నాయకులలో అసంతృప్తిని కలిగించింది. తామెలాగైనా విజయంసాధించాలి! అందుకు కుట్రలు సాగించారు.

కమ్యూనిస్టు వ్యతిరేక ఉపన్యాసాలను విని మోసపోయిన కొందరిని చేర్చారు. ఆరోజు ఉదయమే అమృతలూరులో కమ్యూనిస్టు ఆఫీసుముందు అల్లరిచేసిన రౌడీలకు నాయకత్వమిచ్చారు. మొత్తం 300 మందిని చేర్చి, అమృతలూరులో పార్టీఆఫీసుపైకి దాడి పంపారు. అమృతలూరులోని త్రాగుబోతులను శరణు రామస్వామిగారు సాయంగా యిచ్చారు. వెనుక కారులోవుండి చంద్రమౌళి, శీతారామయ్యగారలు చక్రాని నడుపుతున్నారు.

కమ్యూనిస్టు ఆఫీసుపై దాడి

ఓరాత్రి 2½ గంటలైంది. డప్పులు వాయించుతూ కేకలతో అమృతలూరు పార్టీ ఆఫీసుకు వచ్చారు. "జోషీముఠా నశించాలి! కమ్యూనిస్టుపార్టీ నశించాలి."అంటూ వెర్రి కేకలు వేయసాగారు.

ఆఫీసు చుట్టుముట్టారు. తిడుతూ ఆఫీసు వరండాలోకి ఎక్కారు. ఆఫీసులో వున్న కామ్రేడ్స్‌పై కర్రలను విసిరారు. కామ్రేడ్ బసవయ్య తలకాయ పగిలింది. మరి కొందరికి దెబ్బలు తగిలాయి.

ఇక ఆలసించరాదని, కామ్రేడ్స్ ప్రతిఘటించారు. ఎదురు తిరిగి, కొట్టసాగారు. రౌడీలకు, ఆరౌడీలను ఆమపరించేమూకకు ధైర్యం ఎక్కడిది? చెల్లాచెదరుగా పారిపోయారు. ఈతొక్కులాటలో కొందరు కిందపడ్డారు. పారిపోతూ కొందరి మోకాళ్లు పగిలాయి. ఈదెబ్బలాటలో ఉభయపార్టీలలోని వారికి దెబ్బలు తగిలాయి. దాడిచేసిన ముఠాతోవచ్చిన వెలవోలు శీతారామయ్యగారు గాయపడ్డారు.గాయపడినవారు తెనాలిహాస్పటలులో చేర్చబడ్డారు.

కమ్యూనిస్టు వ్యతిరేకుల కుట్ర యీ విధముగా భగ్నమయింది. ఆఫీసుపై దాడిచేయించినందుకు ఫలితం ముట్టింది. అమాయకులను సభలో రెచ్చగొట్టినారు. కుట్రచేసి రౌడీలను, కొందరు అమాయకులను, చేర్చి ఆఫీసుపైకి పంపారు. దెబ్బలాట జరిగింది. ఉభయపార్టీలకు దెబ్బలు తగిలాయి. నాయకమ్మన్యులైన శీతారామయ్యగారికి గాయం తగిలిందనీ, తమవారికి ఎక్కువమందికి దెబ్బలు తగిలాయనీ, ఇప్పుడుప్రచారంచేసికొంటున్నారు. అవిధంగా దెబ్బలు తిన్నందుకు ప్రజలనుండి సానుభూతి సంపాదించాలని ప్రయత్నించుతున్నారు.

కల్లిబొల్లికబుర్లునమ్మక, ప్రజలు యదార్థం తెలిసికోవాలి. రాత్రి 2½ గంటలకు సభ జరిగిన తరువాత 2 మైళ్లదూరంలో వున్న అమృతలూరులోని కమ్యూనిస్టు అఫీసుపైకి 300 మంది ఎందుకు వెళ్లాలి? అర్ధరాత్రివేళ కేకలు, తప్పెట్లు, తిట్లు ఎందుకు? దాడి నిమిత్తమేనను విషయం స్పష్టమౌతూంది. అంతరాత్రి అయ్యాక జనం నిద్రపోవాలని చూస్తారు. అలాగాక, సభనుంచి 300 మంది ఒకముఠాగా బయలుదేరివెళ్లడమంటే, తప్పకుండా అదొకప్లాను అయివుండాలి. పైఘటనలన్నీ యీ విషయాన్నే రుజువుచేస్తున్నాయి.

దాడిచేసి, ఎదురుదెబ్బతిని, పలాయన మంత్రం పఠించిన ఒక భ్రష్టుడు తెనాలిలో యిలావాగుతున్నాడు: "తస్సాదియ్యా! గాంధీగారి అహింసా విధానం అడ్డువచ్చిందిగాని, లేకపోతేనా,ఏమిచేసేవాడినో?"అని డప్పాలు కొడుతున్నాడు. ఆఫీసుపైకి దాడివెడలడానికి వీనికి అహింస అడ్డురాలేదు. కాలికి బుద్ధి చెప్పడాన్ని సమర్థించుకోడానికి మాత్రం పనికివచ్చింది!

దెబ్బలాట జరిగితరువాత కాంగ్రెసుపెద్దలు పోలీసులకు రిపోర్టుచేశారు. పోలీసులు ఉభయపార్టీలలోను 25 మందిని అరెస్టుచేసి, రిమాండులో వుంచారు.

గోవాడ సభలో నాయకులు చేసిన దుష్ప్రచారంయొక్క పర్యవసానమిది!

ప్రజలంతా సత్యాన్ని గ్రహించి, యీ కమ్యూనిస్టు వ్యతిరేకదుష్ప్రచారాన్ని అరికట్టాలని ప్రార్థన. రంగా, కాశేశ్వరరావు ప్రభృతులు రెచ్చగొట్టే యీ కమ్యూనిస్టు వ్యతిరేక యుద్ధం దేశక్షేమానికి వినాశకరం. కాబట్టి ప్రజలు, దేశభక్తులు యీ విద్రోహ ప్రచారాన్ని ఎదుర్కోవాలి. స్వాతంత్ర్యోద్యమాన్ని రక్షించాలి.

అనుమతి కొద్దినెలల్లో రావచ్చు

(1 వ పేజీ తరువాయి)

ఇలాంటిపరిస్థితుల్లో ఆంధ్రరాష్ట్రంలో ఆరంభమైన నూతనశకాన్ని, నూతన ప్రజా జీవితాన్ని, నూతన అభ్యుదయాన్ని తగినట్లుగా ప్రతిబింబింపజేసి తోడ్పడేందుకు ఆంధ్ర ప్రజలకు ఒక దినపత్రిక అత్యావసరమై వున్నది. అలాంటి దిన పత్రిక లేకపోతే ఆంధ్ర ప్రజావుద్యమము నూతన స్థాయికి పోవడానికి, సర్వతోముఖమైన వికాసం, అభ్యుదయం విలసిల్లడానికి అవకాశంలేకుండా పోతుంది. వైతన్యవంతులై, ఉజ్జ్వల స్వాతంత్ర్య భవిష్యత్‌వైపు నడుస్తున్న ఆంధ్ర ప్రజానీకం యీ కార్యభారాన్ని నిర్వహించడానికి వెనుదీయదనటలో యెంతమాత్రం సందేహంలేదు

'ప్రజాశక్తి' దినపత్రికగా వెలువడాలి

ఆంధ్ర జీవితంలో వివిధ ప్రజాఉద్యమాలను పెంపొందిస్తూ సర్వత్ర నూతన ప్రజాజీవితాన్ని నెలకొల్పుతున్న 'ప్రజాశక్తి' యీ కార్యభారాన్ని నిర్వహించడానికి సిద్ధంగా వుంది. దినపత్రికగా వెలువడడానికి ప్రభుత్వ అనుమతి కోరబడింది. ప్రజావత్రికవలన ప్రభుత్వ అనుమతి కొద్దినెలల్లోనే రావచ్చు.

'ప్రజాశక్తి'ని దినపత్రికగా త్వరలో ఆంధ్ర ప్రజానీకానికి అందించగలమనివిశ్వాసముంది. దీనికి ఆంధ్ర ప్రజలు పూర్తి తోడ్పాటు యివ్వాలి.

నేటి యుద్ధపరిస్థితుల్లో దినపత్రికను నిర్వహించాలంటే కనీసం మూడులక్షల రూపాయలు చేతిలోవుండాలి. ప్రింటింగు మెషిన్ వగైరా యంత్రాలను కొనడానికి 1½ లక్షలు ఖర్చుఅవుతుంది. పేపరువగైరా నిల్వ చేసుకోడానికి కనీసం రు. 50,000 వుండాలి. ఇక పత్రిక కార్యాలయం వగైరా ఆఫీసు భవనాలు నిర్మించడానికి, దానికి తగిన స్థలాన్ని సేకరించడానికి ఒక లక్షరూపాయ లుండాలి. క్రొత్తగా నిర్వహించబడే పత్రిక నిర్విఘ్నముగా సాగిందాలంటే ఒకటి రెండు లక్షల రూపాయలు మూలనిధిగా వుండాలి. ఈవిధంగా 'ప్రజాశక్తి' దైనిక పత్రికగా నిర్వహించబడటానికి ఐదు లక్షల రూపాయల ధనాన్ని సేకరించాలి.

గత మూడు సంవత్సరాలనుండి 'ప్రజాశక్తి' నిర్విఘ్నంగా సాగించడానికి తోడ్పడుతున్న ఆంధ్ర ప్రజానీకం ఐదు లక్షల నిధిని ప్రోగుజేయగలుగుతారని మాకు పూర్తి విశ్వాసముంది. ఇది అసాధ్యమైన కార్యమేమీగాదు.

2500 గ్రామాలలో వ్యాపించిన రైతుఉద్యమంవల్ల తెలంగాణాలో 1000 గ్రామాలకు వ్యాపించిన ఆంధ్రమహాసభ ఉద్యమంవల్ల 50 సంవత్సరాల ఆంధ్రజాతీయోద్యమంవల్ల కాంగ్రెస్ ఉద్యమంవల్ల మేల్కొన్న ఆంధ్రులందరూ ఎచ్చటనున్ననూ, యిందుకు పూనుకుంటే 5 లక్షల రూపాయలను అచిరకాలంలోనే తప్పక ప్రోగుచేయగలం.

ఆంధ్రదేశంలో, రాయలసీమలో, కోస్తా జిల్లాలలో తెలంగాణాలో ఆరంభమయిన నూతన ప్రజాజీవితాన్ని, నూతన విజ్ఞానాన్ని, నూతన సంస్కృతిని, అభ్యుదయాన్ని ప్రజల కళ్ళముందు "ప్రజాశక్తి" దినపత్రిక చిత్రిస్తుంది. తెలుగుభాష మాట్లాడే ప్రజలెచ్చట ఉన్ననూ వారిజీవితాన్ని, వారి విజ్ఞానాన్ని ప్రతిబింబింపజేసి ముందుకుతీసుకుపోవడంలో "ప్రజాశక్తి" దినపత్రిక కృషిజేస్తుంది. ఇట్టి "ప్రజాశక్తి"కి ఆంధ్ర ప్రజాఉద్యమాలను తమ ప్రియమైనసొత్తుగా పోషించుకుంటున్న ఆంధ్ర ప్రజానీకం తమ శక్తికొలది భూరి విరాళాలు యివ్వవలయునని కోరుతున్నాం. ఆంధ్రోన్నతిని కోరు ప్రతి ఆంధ్రుడు సర్వతోముఖమైన ఆంధ్రాభివృద్ధికి తీవ్రకృషి జేస్తున్న "ప్రజాశక్తి"ని దినపత్రికగా నెలకొల్పడానికి తగిన ధనసహాయం చేయాలని విన్నవించుతున్నాం. ఆంధ్రులందరూ మా యీ ప్రయత్నానికి పూర్తిగా తోడ్పడి, "ప్రజాశక్తి"ని రెండుమూడు మాసాల్లోనే దినపత్రికగా ప్రకటించే అవకాశాన్ని కల్పిస్తారని ఆశిస్తున్నాము.

ప్రజాశక్తి చందావివరాలు

సంవత్సరం చందా	5—0—0
అర్ధసంవత్సరం చందా	2—8—0
మూడునెలలచందా	1—4—0

★ యుద్ధసమీక్ష

తాపీ మోహన్‌రావు

మిత్రసేనలు - రెడార్మీ జర్మనీనడిగడ్డమీద చేతులుకలిపాయి

మొన్న 25 వ తేదీ చరిత్రాత్మకదినం. ఆనాడు సాయంత్రం 4 గంటలకు తూర్పునుంచి విజృంభించిన సోవియట్ సేనావాహిని, పడమరనుంచి పొంగుకొచ్చిన మిత్రసేనలు ఎల్బనదీతీరాన కలుసుకున్నాయి. లీప్జిగ్ నగరానికి ఈశాన్యాన: ఎల్బనదికి పైనున్న టోర్గావ్ నగరంలో ఉభయపక్షాల సేనానాయకులు కరస్పర్శ చేసుకున్నారు. అమెరికన్ సైనికులు, రెడార్మీయోధులు చిరకాలం ఒకరికొరకు ఎదురుచూస్తున్న అన్నదమ్ముల్లా కౌగలించుకొని, పట్టరాని సంతోషంకొద్దీ ముద్దులుపెట్టుకున్నారు!

ఈ అపూర్వసంఘటనను పేర్కొంటూ మార్షల్ స్టాలిన్ ఇలా ప్రకటించారు:

"శత్రువిధ్వంసన పూర్తిచేసి, వాడు బేషరతుగా శరణువేడేలా చేయడం మనవిధి. సోవియట్ ప్రజల క్షేమంకోసం, స్వాతంత్ర్యకాముకులగు ప్రపంచ ప్రజల క్షేమంకోసం రెడార్మీ ఈ కర్తవ్యాన్ని తప్పక నెరవేర్చుతుంది. జర్మన్ నదీగడ్డమీద సోవియట్ యోధులతో భుజంభుజం కలిపి నిల్చున్న మిత్రసైనికులకిదే నా అభినందనలు".

ఈ సంఘటనను దిక్కుదిక్కులకు వ్యాపింపచేస్తూ మాస్కోలో 324 ఫిరంగులు, 24 సార్లు విజయగర్జనలు చేశాయి.

ఈ మిత్రసేనల సంగమంతో నాజీ జర్మనీ రెండు భాగాలుగ నరకబడింది. బవేరియా మొదలయిన ప్రాంతాలకు ఉత్తర జర్మనీతో సంబంధం లేకుండా పోయింది. అంతేకాదు. బవేరియా రాజధాని, నాజీ పార్టీకి పుట్టినిల్లు అయిన మ్యూనిక్ నగరంమీదికి అమెరికన్ సేనలు కమ్ముకుపోతున్నాయి. మూడువైపుల నుండి నగరాన్ని సమీపిస్తున్నాయి. వాయువ్య దిక్కున 20 మైళ్ళ దూరంలోనే ఉన్నాయి. అటు ఆస్ట్రియానుంచి దక్షిణ జర్మనీమీదికి రెడార్మీ పురోగమనం సాగుతూనేవుంది.

బెర్లిన్‌లో విజయ పరంపర

4 వైపులనుంచి సోవియట్ సేనలు బెర్లిన్ లోపలికి చొచ్చుకు పోతున్నాయి. ప్రధాన విమానాశ్రయం, కేంద్రపోస్టాఫీసు మొదలైన ముఖ్యప్రదేశాలెన్నో రెడార్మీ చేజిక్కాయి. కార్మికపేటలోకి సోవియట్ సైనికులుదూసుకు పోయారు. నేటికి బెర్లిన్‌లో మూడింటరెండు పాళ్ళు రెడార్మీ స్వాధీనమయింది. నగరంలో, ఆకాశంమీద, ఇళ్ళకప్పులమైన, ఇళ్ళల్లోను, వీధుల్లోను, భూగర్భంలో ఉన్న రైల్వే స్టేషన్లల్లోను - యిలా నాలుగంతస్తుల్లో ఊహించరాని భయంకర యుద్ధాలు చెలరేగుతున్నాయి. కరడుగట్టిన నాజీల ప్రతిఘటనను అణచివేయడానికి సోవియట్ సైనికులు ఇంటింటికి యుద్ధం చేస్తున్నారు. నాజీలతోపాటు బెర్లిన్‌కూడా పూర్తిగా శిథిలమవక తప్పదనిపిస్తుంది. రెడార్మీ చీపురుకట్టలా అడ్డువచ్చిన ప్రతిఘటననంతా ఊడిచిపెట్టి ముందుకుపోతూందని రాయిటర్ విలేఖరి వ్రాశాడు. తెల్లజెండా ఎత్తి మిత్రసేనల శరణుజొచ్చిన జనరల్ డిట్మార్ (మొన్నమొన్నటి వరకు నాజీ అధికారవర్గం తరఫున రేడియో ప్రకటనలు చేస్తూ వచ్చినవారు) ఇక బెర్లిన్ ఎన్నో రోజులు నిలవదన్నారు.

స్టెటిన్ రెడార్మీ వశమయింది. హాంబర్గు తరువాత ప్రధాన పట్టణమయిన బ్రెమెన్ బ్రిటిష్ సేనలకు చేజిక్కింది: హాంబర్గు పొలిమేరల్లోకి వచ్చేశాయి యీ సేనలు. జకోస్లోవేకియాలో ప్రముఖ పారిశ్రామిక కేంద్రమయిన బ్రునోనగరాన్ని రెడార్మీ స్వాధీనపరచుకొంది.

ఉత్తరాన, మధ్య జర్మనీలోను, బెర్లిన్ నగరంలోను, దక్షిణ జర్మనీపైకి మిత్రసేనల విజయయాత్ర వడివడిగాసాగుతూంది. జర్మనీ రక్షణ ఛిన్నాభిన్నమైందనుట స్పష్టము. నాజీ మృగానికివి అంతిమఘడియలు.

కాళ్ళబేరమా?

ఓడ మునిగిపోతుంటే, ఎలుకలన్నీ పారిపోతాయని ఒక సామెత ఉంది. నాజీ హిట్లరుకి కుడిభుజంగా నిలిచి, కనివిని ఎరుగని హత్యాకాండలకు కారకుడయిన గోరింగ్ భార్యాబిడ్డలను వెంటబెట్టుకొని, కావలసినంత డబ్బు మూటగట్టుకొని, పలాయన మంత్రం పఠించాడు. బెర్లిన్‌లోని నాయకమ్మన్యులందరూ ఏనాడో విమానాల్లో ఎగిరిపోయారు. ఇక మిగిలినవారికి కంగారెక్కువయింది. కాళ్ళబేరం ప్రారంభించినట్లు సూచనలు కనబడుతున్నాయి. బ్రిటన్ అమెరికాలకు బేషరతుగా లొంగిపోతానని హిమ్లర్ [illegible]డు. స్వీడన్‌లోని ఒక ప్రముఖుని ద్వారా హిమ్లరు ఈ సూచన అందజేశాడని స్వీడన్ ప్రభుత్వ విదేశాంగ కార్యాలయం ప్రకటించింది. లండనులోని ప్రధానమంత్రి కార్యాలయం నుండి దీని విషయమై ఒక ప్రకటన వెలువడింది. "ఈ పరిస్థితుల్లో ఇలాంటి వార్తలు వ్యాపించడం సహజమే. అయినా మూడు రాజ్యాలకు బేషరతుగా లొంగిపోతేనే మేము అంగీకరిస్తాము. అలాకాక, ఏదో ఒకపక్షానికి లొంగిపోతామంటే అది మిత్రరాజ్యాల్లో చీలిక తేవానికి జరిగే ప్రయత్నమే అని భావిస్తాము" అని ఈ ప్రకటన తెలిపింది. హిమ్లరుచేసిన యీ సూచన చివరి ఘడియల్లోనయినా మిత్రమండలిలో చీలికతేవడానికి చేసిన ప్రయత్నమే - అందుకు సందేహంలేదు. కాని, ఒక పక్షానికయినా బేషరతుగా లొంగిపోవడానికి సిద్ధం అన్నాడంటే, ఇక త్వరలో తనమూకను సమాధికానుందని ఒప్పుకున్నాడన్నమాటే! మిత్రసేనలు, రెడార్మీకలిసే ఈ సమాధిని కడతాయి. ఎల్బ నదీతీరంలో ఈ రెండు సేనలూ కలియడంతో ఈపని ప్రారంభమైంది.

బ్రిటిష్ సేనలుకదిలి ముందుకువస్తే, అన్ని విధాల చేయూతనివ్వడానికి ఉత్తర ఇటలీలో దేశభక్తుల దళాలు సిద్ధంగా ఉన్నాయని లోగడ రాశాం. ఈనాడు ఇటలీలో బ్రిటిష్ సేన విజృంభించి పోనదిమీదుగా ముందుకు సాగింది. అది జరిగిన రెండుమూడు రోజులకే ఒక్కసారిగా పారిశ్రామిక ప్రాంతమయిన ఉత్తర ఇటలీలో ప్రజలు విప్లవం ప్రారంభించారు. ప్రధాన పారిశ్రామిక కేంద్రాలయిన మిలాన్ జినోవా, ట్యూరిన్ మొదలయిన ప్రదేశాలను ఆక్రమించుకొన్నాయి. పొంగుకొస్తున్న ఈ ప్రజావిప్లవాన్ని తట్టుకోలేక జర్మన్ మూకలు "బాబోయ్, శరణు" అని చేతులెత్తాయి. వేలకొలదిగ జర్మన్లు ఖైదీలయారు. బ్రెన్నర్ కనుమగుండా ఇటలీనుంచి జర్మనీకిపోతున్న ప్రధాన రైలుమార్గంకూడా చాలవరకు దేశభక్తుల వశమయింది. ఉత్తర ఇటలీలో ప్రధానభాగమంతా దేశభక్తులు స్థాపించిన "దేశస్వాతంత్ర్య కమిటీ" పరిపాలన కిందికి వచ్చింది. మిత్రసేనలకు సుస్వాగతమనడానికి ఈ కమిటీ నిరీక్షిస్తున్నది.

దేశభక్తుల బారినుండి తప్పించుకొనిపోవాలనుకున్నాడు పాపం ముసోలినీ. కాని, ఆ కిరాతకుణ్ణి పోనిస్తారా? ముసోలినీని వెనకటి ఫాసిస్టు కిరాతకుల్లో ప్రధానులతోసహా పట్టుకున్నారు దేశభక్తులు. మునుపు ఫాసిస్టు పార్టీకి ప్రధాన కార్యదర్శిగానుండిన వారినప్పుడే విచారణచేసి మరణదండన విధించారు. శిక్షప్రకారం వారిని కాల్చివేశారు. త్వరలో ముసోలినీకికూడా అదేగతి పడుతుంది. ఈ మారణహోమానికి ముఖ్యకారకుల్లో ఒకడు అప్పుడే ప్రపంచప్రజల తీర్పుకు గురికానున్నాడు. ఫాసిజాన్ని నామరూపాలు లేకుండా రూపుమాపాలని క్రైమియా సమావేశంలో నిర్ణయించిన కార్యక్రమాన్ని ఇటలీ దేశభక్తులు మరోస్థాయి ముందుకు తీసుకువెళ్ళారు.

1945 మేడే నాడు యూరపు రంగంలో కనపడుతూన్న దృశ్యమిది. మిలిటరిజాన్ని నాజీలు పూర్తిగ నశించేఘడియ ఎంతో దగ్గర పడింది. నాజీసిద్ధాంతానికి మూలపురుషులు నశిస్తున్నారు. ప్రపంచ ప్రజల స్వాతంత్ర్య యుద్ధం మహోన్నతదశకు పోతూంది.

మల్కాపురం యువకుల ఆదర్శకృషి

రెండు సంవత్సరములకు పూర్వం ఈ గ్రామములో (విశాఖజిల్లా) యువకులందరు చేసిన కృషిఫలితంగా గ్రామమండలి అనే సంస్థను స్థాపించారు. దీనిద్వారా తమ విజ్ఞానాభివృద్ధికి ప్రయత్నించుటయేకాక ప్రజల యిబ్బందులను తీర్చుచు, వారికెంతో సేవ చేస్తున్నారు. గ్రామఐక్యతకు పాటుపడుతున్నారు. ప్రజలలోవుండే దురలవాట్లను (త్రాగుడు, జూదం) పోగొట్టడానికి ప్రయత్నించుచున్నారు. కొన్ని విజయాలనుకూడా సాధించగలిగారుచాలమందియువకులుజూదం మాని దేహపరిశ్రమ నిచ్చే కాలిబంతి(foot-ball) మొదలగు ఆటలయందు దృష్టి మరల్చారు. గ్రామమండలి పేరువినితేజూదగాళ్ళకు సింహస్వప్నం. గతసంవత్సరం కలరావచ్చి, ప్రజలను బలిగొనుచున్నపుడు ఆరోగ్య పద్ధతులను వారికిచెప్పి, మందులిచ్చి, యితర విధములుగా ఎంతోసేవచేసి, ప్రజల మన్ననను పొందారు. గత నాలుగు సంవత్సరాలనుండి వేసవికాలం రాగానే నూతులలోని నీరెండిపోయి త్రాగానికే నీరులేక, ప్రజలు నానాఅవస్థలు పడుతున్నారు. ఈసంవత్సరం అప్పుడే నీటి కరువు ప్రారంభమైనది. గ్రామమండలి యువకులు చొరవతీసుకొని మహజరు తయారుచేసి, 500 సంతకాలతో జిల్లాకలెక్టరుకు పంపించారు.

ఈ సంవత్సరం గ్రామంలో మశూచి ప్రవేశించింది. ఆరోగ్యశాఖవారు పరీక్షించి 15 గురికి జబ్బు వచ్చిందని చెప్పారు. వెంటనే గ్రామమండలి సభ్యులు టీకాలు వేయించడంలో ఆరోగ్యశాఖవారికి సహాయంచేశారు. మరికొందరు వీధివీధికి యింటియింటికి తిరిగి, యిళ్ళవగైరాలు శుభ్రంగా వుంచుకోవాలని, ప్రతి ఒక్కరు టీకాలు వేయించుకోవాలని ప్రచారం చేశారు. సుమారు 1500 మందికి టీకాలు వేయించారు. ఈవిషయంలో ఆరోగ్య శాఖవారు కూడ వోపికతో పనిచేశారు. తరువాత క్రొత్తవారిని మశూచి తాకలేదు. ఈ ప్రచారంలో "ప్రజాశక్తి" లోని "మశూచి వ్యాధి", "టీకాల అవసరం" అనే వ్యాసాలు చాల వుపయోగపడ్డాయి. మశూచి పెద్దజాడ్యముగా వ్యాపించకుండా యువకులు అరికట్టి కొన్ని ప్రాణాలను కాపాడగలిగారు.

గ్రామంలోని దేవాలయం ఒక కులంవారి స్వాధీనంలోనే వుంది. ఇది కక్షలకుకూడ ఒక కారణం. కాని గ్రామమండలి సభ్యులు అన్ని కులాలవారికి ప్రాతినిధ్యముండే ఐక్య కమిటీకొరకు కృషిచేసి విజయంసాధించారు. ప్రస్తుతం ఆకమిటీయే దేవాలయం వ్యవహారం చూస్తూంది.

కష్టజీవుల్లార!

(మాస్కో పొలిమేరలోన మాదిరి)

కష్టజీవుల్లార కార్మిక కర్షకులార
కక్షలనెడబాసి ఒకటై కదలిరండయ్యా ॥క॥
ప్రపంచ ప్రజలందరకు శిరసొంచి చెప్పరగు యీ
అరుణపతాకం అండనే వెరువక నిలువండీ ॥క॥
ఎర్రజెండా చేబట్టి ఎర్రసేన యీనాడు
ఎదురులేకనే అరిగి బెర్లిన్‌లోకిపుడూ ॥క॥
బెర్లిన్‌నడిగడ్డపైకి పోరైనురా యెర్రసేన
మీదేశాటికి హిట్లరు కాడేవెళ్ళునురా ॥క॥
మేడేకి బెర్లిన్‌మీద మిలమిలమని యెర్రజెండా
శాంతి అభ్యుదయంబుల కింక దిక్కూదిగుర్తుగ విహరిల్లోయ్ ॥క॥
తెల్లనిబండారం నడుము వెర్గెనురా యెర్రజెండా
అయ్యారై నారోయ్ జర్మన్ సైనికు లీనాడూ ॥క॥
దానవప్రభ చెర్రసేన స్వాతంత్ర్యబాటను చేసె
పీడితప్రజలంతా ఒకటై బాటను నడువండోయ్ ॥క॥
యూరోపు దేశమంత ఏకమై ప్రజాద్రోహుల
పారద్రోలిరి దాసిరి, పారతంత్ర్యమున్ ॥క॥
దాపిన విముక్తి కొరకు ఏకమై భారతీయులు
చీలికలన్ వీడి స్వార్థం యత్నాలను గొట్టి ॥క॥
స్వాతంత్ర్యము సంపాదింపా సాగిరావారి ముందుకు
సమయమిదేనోయ్ స్వేచ్ఛను సంపాదిద్దామోయ్ ॥క॥

— కామ్రేడ్ మాదినేని వెంకటేశ్వరరావు

Editor : M. Chandrasekhara Rao, Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet - Bezwada.

END OF ISSUE